పేజిలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

N24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 146 | బుధవారం 11-3-2026 | పేజిలు 12 | వెల 5/-

## స్పీకర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు!

### ఆయనపై ప్రభుత్వ ఒత్తిడి ఉంది

**రాహుల్‌ను మాట్లాడనివ్వడం లేదు**

**స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం మీద చర్చలో విపక్ష సభ్యుల విమర్శలు**

**విపక్ష సభ్యులకే స్పీకర్ ఎక్కువ అవకాశాలిచ్చారు**

**రాహుల్‌కు సభ అంటే గౌరవమే లేదు: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు**




**న్యూఢిల్లీ, మార్చి 10: మీడియా టుడే**
లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై వాడీవేడిగా చర్చ జరిగింది. అద్భుతమైన శీర్షికలను సృష్టించడం కోసమే ప్రతిపక్షాలు స్పీకర్‌ను తొలగించాలంటూ తీర్మానాన్ని ప్రవేశపెట్టాయని అధికారపక్ష సభ్యులు విమర్శించగా.. స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని విపక్ష సభ్యులు ఆరోపించారు. కొందరు మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేశారని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కీలక అంశాలపై మాట్లాడే అవకాశమే ఇవ్వలేదని పేర్కొన్నారు. మంగళవారం లోక్‌సభలో ఈ తీర్మానంపై చర్చను కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రారంభించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు, సభా గౌరవాన్ని రక్షించేందుకే లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. స్పీకర్ తటస్థంగా ఉంటారని అందరూ ఆశిస్తారన్నారు. కానీ, ఓం బిర్లా సభలో రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశమే ఇవ్వరని చెప్పారు. స్పీకర్ అంటే సభా గౌరవానికి ప్రతీక అని, దేశ స్వాతంత్ర్యం, స్వేచ్ఛకు చిహ్నమని తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగతంగా సభ్యులందరితో ఆయన సత్సంబంధాలు కలిగి ఉన్నారని.. అందుకే ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని బాధతో ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ ఒత్తిడితోనే ఆయన సరిగా విధులు నిర్వర్తించడం లేదన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు జోక్యం చేసుకుంటూ.. కాంగ్రెస్ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఎలాంటి పక్షపాతంతో వ్యవహరించలేదని, అందరికీ సమాన అవకాశాలు కల్పించారని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులకే ఎక్కువ సమయం ఇచ్చారన్నారు. సభలో స్పీకర్ నిర్ణయమే అంతిమమని, దానికి సభ్యులందరూ కట్టుబడాలన్న మాజీ ప్రధానులు నెహ్రూ, రాజీవ్ గాంధీ వ్యాఖ్యలను ప్రస్తావించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడం తమకు ఇష్టం లేదని, రాజకీయ ఒత్తిడితోనే పెట్టాల్సి వచ్చిందంటూ 50 మంది విపక్ష సభ్యులు తనతో చెప్పారని రిజిజు వెల్లడించారు. రాహుల్ గాంధీకి అసలు సభ అంటేనే గౌరవం లేదని, సమావేశాలకు హాజరవకుండా విదేశాలకు విహార యాత్రలకు వెళ్తుంటారని దుయ్యబట్టారు. ఆయన కంటే ప్రతిపక్ష నేతగా ప్రియాంక ఉండడం మంచిదని అన్నారు. కాగా, ఈ చర్చ జరుగుతున్న సమయంలో స్పీకర్ ఓం బిర్లా సభలో లేరు. అవిశ్వాస తీర్మానంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందనతో బుధవారం ఈ చర్చ ముగియనుంది.

## మంత్రిచే మీడియా టుడే,ఎడబ్ల్యూజేఏ క్యాలెండరు ఆవిష్కరణ



**స్టేట్ బ్యూరో హైద్రాబాద్ మీడియా టుడే**
తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన మీడియా టుడే జాతీయ పత్రిక, ఇంగ్లీష్ డైలీ న్యూస్ పత్రిక,మీడియా టుడే టీవీ, ఎన్24 న్యూస్ సంస్థల చైర్మన్, మేనజింగ్ డైరెక్టర్,ఎడబ్ల్యూజేఏ
అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. కోటేశ్వరరావు (కేకేఆర్) ఈ సందర్భంగా తెలంగాణ వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా చేతులమీదుగా మీడియా టుడే జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండరు మరియు ఎడబ్ల్యూజేఏ డైరీ, క్యాలెండరు ఆవిష్కరించడం జరిగింది. జర్నలిస్టుల సంక్షేమం సమస్యల గురించి మంత్రితో కే.కోటేశ్వరరావు చర్చించడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి జర్నలిస్టుల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో చేస్తుందని ఈ ప్రభుత్వం ఎప్పుడు జర్నలిస్టులకు అండగా ఉంటుంది అని తెలిపారు..జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలును వాటి పరిష్కారాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలియచేశారు.





## ఓటర్ల జాబితా నుంచిఅర్హులైన ఏ ఒక్కరినీ తొలగించం!

**అనర్హుల పేరు జాబితాలో ఉండకూడదనేదే లక్ష్యం.. ఇక బెంగాల్‌లో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ స్పష్టీకరణ**

**కోల్‌కతా, మార్చి 10: మీడియా టుడే**
అర్హులైనవారి పేర్లను పశ్చిమబెంగాల్ ఎన్నికల జాబితా నుంచి తొలగించబోమని ముఖ్య ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే తమ లక్ష్యమని తేల్చిచెప్పారు. మంగళవారం కోల్‌కతాలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఓటరుకూ ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తామని నొక్కి చెప్పారు. ‘ఓటు వేయడానికి అర్హులైన ప్రతి ఒక్కరి పేరూ జాబితాలో ఉండాలి, అలాగే అనర్హుల పేరు జాబితాలో ఉండకూడదు అనేదే లక్ష్యం’ అన్నారు. బెంగాల్‌లో సర్ ప్రక్రియపై విమర్శల గురించి మాట్లాడుతూ ‘12 రాష్ట్రాల్లో ఎలా చేశామో.. బెంగాల్‌లోనూ అలాగే చేశాం’ అని చెప్పారు. సర్ ప్రక్రియ తర్వాత ఫిబ్రవరి 28న ప్రచురించిన ఓటర్ల జాబితాతోపాటు అనుబంధ ఓటర్ల జాబితాలనూ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని తెలిపారు. ‘శాంతిభద్రతలపై రాష్ట్ర యంత్రాంగం సన్నద్ధత ఆధారంగా బెంగాల్‌లో ఎన్ని దశల్లో ఎన్నికలు నిర్వహించాలనేది నిర్ణయిస్తాం’ అన్నారు. రాజకీయ నాయకులు హింసకు, ఓటర్లను, ఎన్నికల అధికారులను బెదిరించడానికి ప్రయత్నిస్తే సహించే ప్రసక్తే లేదని సీఈసీ తేల్చిచెప్పారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ సూచనల మేరకు నిక్కచ్చిగా పనిచేయాలన్నారు. నిర్లక్ష్యాన్ని సహించబోమని చెప్పారు. రాజకీయ పార్టీల విమర్శలపై మాట్లాడుతూ.. ‘రాజకీయ పార్టీల వ్యాఖ్యలపై ఈసీ వ్యాఖ్యానించడం తగదు. రాజకీయ ప్రకటనలకు మేం స్పందించం. రాజ్యాంగం ప్రకారమే ఈసీ పనిచేస్తుంది’ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ బూత్‌లలో 100 శాతం వీడియో రికార్డింగ్ నిర్వహిస్తామన్నారు. ‘ఎన్నికల దశ.. పశ్చిమబెంగాల్‌కు గర్వకారణం’ అనే ఈసీ నినాదాన్ని సీఈసీ వెల్లడించారు. కాగా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు కోల్‌కతా పర్యటనలో నిరసన సెగ తగిలింది. మంగళవారం ఉదయం ఆయన దక్షిణేశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించినప్పుడు కొందరు నల్ల జెండాలు, ‘గో బ్యాక్’ నినాదాలతో ఆందోళన నిర్వహించారు. ఆదివారం రాత్రి ఆయన కోల్‌కతాకు విచ్చేసినప్పుడు విమానాశ్రయంలోనూ అలాంటి నిరసనే ఎదురైంది. సోమవారం కాళిఘాట్ ఆలయాన్ని సందర్శించినప్పుడు కూడా అలాంటి నిరసనే ఆయన ఎదుర్కొన్నారు. అయినప్పటికీ షెడ్యూల్ ప్రకారం తన కార్యక్రమాలను ఆయన కొనసాగించారు.

**ఓటర్ల తొలగింపుపై మమత నిరసన**
సర్ ప్రక్రియ ద్వారా పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా నుంచి అర్హుల పేర్లను తొలగిస్తున్నారంటూ ఈనెల 6వ తేదీ నుంచి ధర్నాలు నిర్వహిస్తున్న సీఎం మమతా బెనర్జీ.. ఐదోరోజైన మంగళవారం ‘డ్రాయింగ్’ ద్వారా తన ఆందోళనను వ్యక్తం చేశారు. ఆకుపచ్చని బోర్డు పైభాగంలో తెల్లని స్కెచ్‌పెన్‌తో ‘సర్’ అని, బోర్డు మధ్య భాగంలో ‘అదృశ్యం(వానిష్)’ అని ఆమె రాశారు. దాని కింద వృత్తాలను ఒకదానిపై ఒకటి గీస్తూ.. మొత్తం తెలుపురంగుతో నింపేశారు.

**ఆ న్యాయాధికారుల నిర్ణయాలను ప్రశ్నించొద్దు!**
పశ్చిమబెంగాల్‌లో సర్ ప్రక్రియ అమలు విషయంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. ఈ ప్రక్రియలో ఓటర్లకు సహకరించేందుకు నియమించిన న్యాయాధికారుల నిర్ణయాలను కనీసం ప్రశ్నించే ధైర్యం కూడా చేయొద్దని స్పష్టం చేసింది. త్వరలో ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్ పరిధిలో నియమించిన




న్యాయాధికారుల తీరును ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వం, ఈసీపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితాలో పేర్లు లేని ఓటర్లకు సహాయంగా కోర్టు నియమించిన న్యాయాధికారులు ఇప్పటికే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని, ఇంకా వాళ్లు ఏం కోల్పోవాలని కోరుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ ధోరణిని తాను సహించబోనని, న్యాయాధికారుల నిర్ణయాన్ని గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. “ఈ పిటిషన్‌ను ఎవరు దాఖలు చేశారు? ఇరుపక్షాల విశ్వసనీయతపైనా మాకు సందేహాలు ఉన్నాయి.” అని వ్యాఖ్యానించారు. బెంగాల్ ప్రభుత్వం, పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ/న్యాయవాది కల్యాణ్ బెనర్జీ వాదనలు వినిపించారు. అలాంటి పిటిషన్ దాఖలైన విషయమే తమకు తెలియదని వారిద్దరూ కోర్టుకు తెలిపారు. న్యాయాధికారుల తిరస్కరణకు గురైనవారు అప్పీల్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా కోర్టు స్పందించింది.

## కేసీఆర్‌ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తా

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్ మార్చి 13 మీడియా టుడే**



తాను ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అవసరమైతే కేసీఆర్‌నే తన జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తానన్నారు. రాజకీయంగా డాడీ, మోదీ, రేవంత్‌రెడ్డి తనకు ప్రత్యర్థులని, వారితోనే తన రాజకీయ కొట్లాట ఉంటుందని స్పష్టం చేశారు. తాను రాసిన లేఖ లీకైన నాటినుంచి ఇప్పటివరకు కేసీఆర్, కేటీఆర్‌తో మాట్లాడలేదని తెలిపారు. తన తల్లితో ఎమోషనల్‌గా మాత్రమే మాట్లాడుతున్నానని చెప్పా రు. వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు న్యాయం చేయాలంటూ ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ వద్ద కవిత చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను భగ్నం చేస్తూ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున ఆమెను అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అయితే బాధితుల కు న్యాయం చేసేవరకు దీక్ష కొనసాగుతుందంటూ జాగృతి కార్యాలయం వద్ద కవిత మళ్లీ దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ఓ మీడియాలో మాట్లాడుతూ.. 2022 మే నెలలో తనపై కేసు నమోదు చేసినప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పారు. తనకు ఎవరి మద్దతూ లేదనే బాధ వేసిందని, అందరినీ ట్రోల్ చేసే బీఆర్ఎస్ సోషల్ మీడియా తనకు అండగా నిలవలేదని అన్నారు. తెలంగాణ అస్థిత్వంగా, తెలంగాణ మదర్ బోర్డుగా పనిచేసే పార్టీ వస్తుందని తెలిపారు. “జైలు నన్ను జగమొండిని చేసింది. ఇందుకు కారణమైన వారు తప్పకుండా అనుభవిస్తారు. జాతీయ రాజకీయాల్లో నాకు శత్రువులు ఎవరన్నది కాదు. మనకు నష్టం చేస్తున్నది ఎవరనేది గుర్తించాలి. మోదీ, డాడీ, రేవంత్‌తో కొట్లాడాలి. వారు శత్రువులా? కాదా? అన్నది కాదు. ప్రత్యర్థులన్నది ముఖ్యం. మా పార్టీ నిలబడాలంటే ప్ర త్యర్థులతో కొట్లాడాల్సిందే” అని కవిత స్పష్టం చేశారు. వెలుగుమట్ల బాధితుల గోడును పట్టించుకోవాలని, అక్కడ కూల్చిన ఇళ్ల స్థానంలోనే కొత్త ఇళ్లు కట్టించాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు తన నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో పేదల భూములను కబ్జా చేస్తున్నారని, వెలుగుమట్లలో భూముల రేట్లు పెరగటంతో పేదల ఇళ్లు కూల్చి ఆ స్థలాన్ని పెద్దలకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. రాజ్యాంగం పట్టుకొనే మాట్లాడే రాహుల్‌గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. కాగా, ఖమ్మంలో కవితతో పాటు.. బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ చేపట్టిన నిరాహార దీక్షను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున భగ్నం చేశారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్, మార్చి 10 మీడియా టుడే**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని, ఈ నెల 16 నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. గోల్కొండ రిసార్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఓరియెంటేషన్ సమావేశం మంగళవారం ముగిసింది. కాంగ్రెస్ హామీల అమల్లో వైఫల్యాలు, మోసాలను ఎండగట్టేందుకు ఈ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో చర్చించారు. అనంతరం పార్టీ సీనియర్ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా అసెంబ్లీలో ఏ కమిటీలను వేయలేదన్నారు. డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కూడా జరగలేదని, మొక్కుబడిగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీని బీఆర్ఎసకు ద్రోహంచేసి వెళ్లిన ఎమ్మెల్యేకు ఇచ్చారని తెలిపారు.

## ఉపాధి హామీకి 40 శాతం నిధులు!

**బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో మంత్రులు పొంగులేటి, సీతక్క**



**హైదరాబాద్, మార్చి 10 మీడియా టుడే**
పేరు మార్చినా ఉపాధి హామీ పథకం కొనసాగుతోందని, దానికి రాష్ట్ర వాటా కింద బడ్జెట్లో ఈసారి 40 శాతం నిధులను కేటాయించాల్సి ఉంటుందని మంత్రి సీతక్క కోరారు. పూర్తిగా పేదల కోసం ఉద్దేశించిన పథకమని, దీనికి కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తోందని, ఆ లోటును భర్తీ చేసే విధంగా ఈ పథకానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించాలని వివరించారు. ఉపాధి అవకాశాలు తగ్గకుండా అవసరమైన నిధులు కేటాయించి పథకం కొనసాగేలా చూడాలన్నారు. సచివాలయంలో మంగళవారం వివిధ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై సన్నాహక సమావేశాలు జరిగాయి. ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, వివేక్ పాల్గొన్నారు. బడ్జెట్‌లో తమ శాఖలకు ప్రతిపాదించిన మేర నిధులివ్వాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మించాలని నిర్ణయించామని, వీటికి నిధుల కేటాయింపు ఉండాలని తెలిపారు. కొత్త బడ్జెట్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలకు శాశ్వత భవనాలను నిర్మించాలని నిర్ణయించామని, వీటికి నిధులను కేటాయించాలని మంత్రులు పొంగులేటి, సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాబోయే మూడేళ్లలో గ్రామ పంచాయతీలన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలని, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు, ప్రణాళికను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.స్థలాలు అందుబాటులో ఉన్న చోట తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయ భవనాలను కలిపి నిర్మించే అవకాశాలను పరిశీలించాలన్నారు. పట్టణాల్లో రహదారులపై కొంతమంది చంటి బిడ్డలను పెట్టుకుని యాచక వృత్తిని కొనసాగిస్తున్నారని, వారందరినీ శిశు విహార్‌లలో చేర్పించాలని నిర్దేశించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు.

# పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 10, 2026:**
పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం రాజంపేట గ్రామంలో జిల్లా పశుసంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గత సంవత్సరం 100 శాతం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ పారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అవసరమైన మందులను అందిస్తుందని, జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమను నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రణాళికలను, లైవ్ స్టాక్ పథకంలో ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తుందని తెలిపారు. గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించి ఆశ్రయం పొందుతున్న వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, నర్సరీ లను సందర్శించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందించాలని, నర్సరీలలో మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని ద్వారక గ్రామంలో గల షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాబోధన తీరు అంశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్య బోధన చేయాలని, వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని గోదావరి నది తీరం సమీపంలో పుష్కర ఘాట్ ఏర్పాటుపై అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. వెల్గనూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలానికి పరిశీలించి నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యాబోధన తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలించి పల్లె దవాఖాన ను సందర్శించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండలంలోని గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ఆలయ అభివృద్ధి, వాహనాల పార్కింగ్ అంశాలను పరిశీలించి పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవసరమైన భూములను పరిశీలించి వివరాలతో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**కోదాడ, మార్చి 10 (మీడియా టుడే)-:**
99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్






గర్ల్స్ హై స్కూల్ కట్ట శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ వంటశాల, కంప్యూటర్ రూమ్, స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని కలెక్టర్ కోరారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు.రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ కార్యాల యంలను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, సుశీల భాయ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో కలుషిత ఆహారం

## - అధికారులకు కలెక్టర్ వార్నింగ్ - ఆహార భద్రతపై కలెక్టర్ అంకిత్ సమీక్ష.

### విద్యార్థుల ఆహార భద్రతలో నిర్లక్ష్యం సహించమని హెచ్చరిక.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి10(మీడియా టుడే):**
జిల్లాలోని విద్యాసంస్థలు, వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తో కలిసి జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు, ఆర్‌సీవోలు ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా విద్యాసంస్థల్లో ఆహార భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాలయాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై పూర్తి బాధ్యత సంబంధిత ఆర్‌సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులదేనని స్పష్టం చేశారు. కలుషిత ఆహార ఘటనలపై కేవలం వంటవారు లేదా వార్డెన్లపై చర్యలు తీసుకోవడం సరిపోదని, కలుషిత ఆహార ఘటనలపై కేవలం వంటవారు లేదా వార్డెన్లపై చర్యలు తీసుకోవడం సరిపోదని, ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల మణుగూరులోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కలుషిత ఆహార ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం కొందరు విద్యార్థినులు తమ తల్లిదండ్రులు ఇంటి నుంచి తీసుకువచ్చిన బిర్యానీ, మాంసాహార పదార్థాలు తీసుకోవడంతో అస్వస్థతకు గురైనట్లు వెల్లడైందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన ఆహార భద్రత కమిటీ సభ్యులు ముందుగా వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన తరువాత మాత్రమే విద్యార్థులకు వడ్డించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని విద్యాసంస్థలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో కాంగ్రెస్ ముసుగు వేసుకుని

# టీడీపీ పాలన సాగుతుంది

## దావా వసంత



**జగిత్యాల మీడియా టుడే- మార్చు 10**
జగిత్యాల పట్టణంలో ని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో దావా వసంత విలేకరుల సమావేశం ఏర్పాటు.రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల ప్రణాళిక పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరొకసరి మభ్యపెడుతుంది. .రేవంత్ ప్రభుత్వం చేసిన మోసాల నుండి , కాలయాపన నుండి మరోసారి ప్రజల దృష్టి మళ్లించాలనే ఉద్దేశంతో 99 ఆఫర్ పెట్టారు.. రైతు బంధు పథకం చెత్తా పథకం అని ముఖ్యమంత్రి అంటున్నారు... ఆయనే ఒక చెత్తా మనిషి.. రైతుబంధు అమలు కోసం రిజర్వ్ బ్యాంక్ నుండి 9 వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చారు.. ముఖ్యమంత్రికి దేనిపై అవగాహన లేదు.. ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ఆర్భాటం తప్ప ప్రజాశక్తి చిత్తశుద్ధి లేదు ఈ ప్రభుత్వానికి గతంలో పార్టీ మారిన వారిని రాళ్ళ తో కొట్టాలి. అని రేవంత్ అన్నారు.. ఇప్పుడు ఎవరిని రాళ్ళ తో కొట్టాలి..తెలంగాణ రాష్ట్ర పాలన అంత ఆంధ్రా ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పడగా నీడలో కాంగ్రెస్ ముసుగు లో టి. డి. పి. పాలన కొనసాగుతుంది. 99పథకం మ లేదా ప్రణాళిక నా ఎన్ని రోజులు ఇలా ప్రజలను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తారు

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి



**( మీడియా టుడే గరిడేపల్లి)**
కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే సమగ్ర గ్రామాల అభివృద్ధి సాధ్యం అని గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పయిడిమర్రి రంగనాథ్ అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండలం గారకుంటతండాలో ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ ఏఈ కళ్యాణ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రామాంజిగౌడ్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సందీప్, పరమేష్, గ్రామ ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, గ్రామ వార్డు మెంబర్లు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మండల సమాఖ్య ఈసి సభ్యులకు సబ్ కమిటీ లు ఏర్పాటు



**రాజన్న సిరిసిల్ల: మార్చి 10:**
మంగళవారం రోజు ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య ఈసీ సభ్యులకి సబ్ కమిటీల ఏర్పాటు, ఆవశ్యకత కమిటీ సభ్యులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యత గురించి సీనియర్ సీ.ఆర్.పీలు శిక్షణ అందించడం జరిగింది. మహిళలు సామాజిక భద్రత కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పై వివరించడం జరిగింది. “అంతర్జాతీయ మహిళా దినోత్సవం” సందర్భంగా కేక్ కట్ చేసి మండల సమాఖ్య అధ్యక్షురాలిని, కొత్త సంఘాల ఏర్పాటు లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ సంఘ అధ్యక్షులను, మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య, ఏ. పీ. యం చెన్నబోయిన కుమారస్వామి, సీ.సీ.లు రామచంద్రారెడ్డి, వెంకటేశం, రామచంద్రం,, విఠల్ రెడ్డి, రాజేశ్వరి, సీనియర్ సీ ఆర్ పీ లు నర్మద, రజిత,వివిధర్ గ్రామాల అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## పీఎన్‌జీ గ్యాస్ పైప్ లైన్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ మార్చి 10(మీడియా టుడే)–:**
పీఎన్‌జీఆర్ బి 2.0 డ్రైవ్ లో భాగంగా ఇంటింటికి పైప్ లైన్ ద్వారా గ్యాస్ సప్లై చేయడానికి స్మార్ట్ మీటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూఎల్. పి. జి తో పోలిస్తే పైప్ లైన్ గ్యాస్ ధర తక్కువ మరియు ప్రమాదాలు జరగడానికి వీలు లేకుండా అందరికి ఉపయోగకరం గా ఉంటుంది అని ఆమె అన్నారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,రాను రాను నియోజకవర్గం మొత్తం ఇదే విధంగా పైప్ లైన్ గ్యాస్ సప్లై కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెగా గ్యాస్ కంపెనీ మేనేజ్మెంట్, మరియు వార్డ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## నిరుపయోగ వస్తువులు, పరికరాలను తొలగించాలి

**ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి**

**రికార్డులు, ఫైళ్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐడీఓసీలో ప్రతి అంతస్తులోని కార్యాలయం తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 10**
: ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్చత .. పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై తనిఖీ చేశారు.గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పీ ఆర్, ఆర్ అండ్ బీ, బీసీ సంక్షేమ శాఖ, డీటీ సీపీఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డీఆర్ డీఓ, మైనింగ్, సీపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డీపీఆర్ఓ, సంక్షేమ శాఖ తదితర కార్యాలయాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్ లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గురుకులాల్లో నాణ్యమైన ఆహారం, భద్రత కల్పించాలి

**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**- విద్యార్థుల ప్రాణాలకు భరోసా ఇవ్వాలి**

**కలుషిత ఆహారం ఘటనలు దారుణం**



**మణుగూరు ,మార్చి 10(మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమైన విషయం అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు గురుకులాల్లో సీటు కోసం తల్లిదండ్రులు ఎమ్మెల్యేలు, నాయకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుతం గురుకులాలకు పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులు భయపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆయన మండిపడ్డారు.ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు పట్ల బాధ్యత లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు.గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సరైన భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని రేగా కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన

**సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య**




**కోదాడ, మర్చి 10(మీడియా టుడే)–:**
గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య ప్రజా పాలన కార్యక్రమానికి ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఎంపీఓ రాంబాబుని గ్రామానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధికారులతో కలిసి గ్రామంలో ఉన్న పలు ముఖ్యమైన పనులను పరిశీలించారు. త్వరలో జరగనున్న శ్రీ వర వర రంగనాయక స్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి కావలసిన వాటర్ ఫెసిలిటీ,రవాణా సౌకర్యాలు, శాంతి భద్రతలు, హెల్త్ క్యాంప్, గురించి అధికారులను అభ్యర్ధించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఉన్న నర్సరీ, హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి అక్కడి బోధనా విధానం 10వ తరగతి విద్యార్థుల పరీక్షల సిద్ధత గురించి టీచర్లను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించారు. గ్రామంలోని వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి అక్కడి సేవల పరిస్థితిని తెలుసుకున్నారు. మహిళల సాధికారత కోసం గ్రామంలో ఎస్ హెచ్ జి పొదుపు సంఘాల మహిళల కోసం నిర్మించబడుతున్న మీటింగ్ హాల్ పనుల గురించి సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య గారు అధికారులకు వివరించారు.తదుపరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామంలో ఉన్న వివిధ సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజల అవసరాల గురించి సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అధికారులకు సమగ్రంగా వివరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం గణపవరం గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవిత రెడ్డి, ఏఎన్ఎం విజయలక్ష్మి, జిపిఓ అన్నపూర్ణ, 9వ వార్డు మెంబర్ బండి చిన కోటయ్య, కాసాని శ్రీను, పోశం శ్రీను, కొండ ధనమూర్తి, బలుగూరి నాగస్వరప్, ఇర్ల నర్సిరెడ్డి, శ్యామకురి గురవయ్య, జంగం గాంధీ, అమరబోయిన లక్ష్మయ్య, పోశం కృష్ణయ్య, శెట్టి అప్పారావు,పిడమర్తి పుల్లయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడైతే ఇండ్లు కూల్చారో అక్కడే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

**బండారి ఐలయ్య- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో ఉన్న వెలుగుమట్ల భూ నిర్వాసితులను పరామర్శించడానికి వెళ్లిన ఆ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాలకు సంబంధం లేనటువంటి బోధన్ భూమిలో పేద ప్రజలు ఇండ్లు నిర్మించుకొని సరైన ఉపాధి లేక,కాయో కష్టమో చేసి అనేక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నటువంటి వెలుగుమట్ల ప్రజలపై ఒక్కసారిగా ప్రభుత్వ యంత్రాంగం విరుచుకుపడి ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా హెచ్చరికలు లేకుండా వారి గూడును చిత్రం చేసినటువంటి పరిస్థితి మన కళ్ళ ముందు ఇంకా కదిలాడుతూనే ఉంది.వెలుగుమట్లలో ఇల్లు కూల్చి అంబేద్కర్ భవనంలో నిర్బంధించి ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు కూడా అందించడం లేదని తాగడానికి నీళ్లు లేని పరిస్థితి తినడానికి తిండి లేని పరిస్థితుల్లో ఆ వెలుగుమట్ల భూ నిర్వాసితులు బిక్కుబిక్కుమంటూ అంబేద్కర్ భవన్లో గడుపుతున్నారని,ఇప్పటికైనా జిల్లా మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల గురించి ఆలోచించి వారికి సరైన న్యాయం చేయాలని, ఎక్కడైతే ఇండ్లు కోల్పోయారో అక్కడే వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఇండ్లు



కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని, నమ్మి ఓట్లు వేసి గద్దని ఎక్కించిన ప్రజలను నట్టేట ముంచుతున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు రాష్ట్ర ప్రభుత్వం వెలుగుమట్ల భూనిర్వశితులకు న్యాయం చేయకపోతే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకత్వంలో బలమైనటువంటి ఉద్యమాలకు శ్రీకారం చుడతాం అని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోలా లక్ష్మీనారాయణ,బజ్జూరు వెంకటరామిరెడ్డి,గిరి,పాముల మోహన్రావు,షేక్ సుబహాన్,సుదర్శన్,వి వి రావు, లక్ష్మీ,జానకి,సురేష్, ఉమాశంకర్,మాధవరావు జాన్ రెడ్డి పటేల్,సంగమ్మ,అన్నపూర్ణ,మస్తాన్, శ్రీకాంత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



**వలిగొండ మార్చి 10 మీడియా టుడే**
భారతదేశంలో మహిళా విద్య కోసం,సామాజిక సమానత్వం,కుల వివక్ష నిర్మూలన కోసం,అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే యొక్క చిత్రపటానికి ఐద్వా మండల అధ్యక్షురాలు కర్నాటి మత్స్యారాణి,పట్టణ అధ్యక్షురాలు శీలం ఇందిర లు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తన భర్త అయిన జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశంలో మొదటి మహిళా పాఠశాలను 1848లో ఆమె ప్రారంభించారని అన్నారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా గళమెత్తి, స్త్రీ సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారని వారు తెలిపారు. కుల వ్యవస్థపై పోరాటంతో పాటు, కులమత భేదాలు లేని సమాజం కోసం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడారు.మహిళల హక్కుల కోసం, వారి సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేశారని వారు కొనియాడారు.అన్ని సామాజిక మూస ధోరణులను ఛేదించారు. కులమత భేదాలు లేని సమాజం కోసం,అట్టడుగు వర్గాల హక్కుల కోసం సామాజిక అసమానతలను అంతం చేసి,అందరికీ సమానత్వం సాధించాలనే లక్ష్యంతో సామాజిక విప్లవకారిణిగా అనునిత్యం పోరాడారని,ఆమె స్ఫూర్తితో సామాజిక న్యాయంకోసం, అణిచివేత,దోపిడీకి వ్యతిరేకంగా ప్రతీ ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శోభ,లక్ష్మీ, శోభ,పద్మ,జయమ్మ, పెంటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఆర్ఎం పాఠశాల ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం

**పేద విద్యార్థులకు తక్కువ ఫీజు తో కార్పొరేట్ విద్యను అందించాలి**

**పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకునీ ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి ఎమ్మెల్యే**

**కోదాడ మార్చి 10 (మీడియా టుడే)–:**
ఉన్నత విద్య క్రమ శిక్షణకు మారుపేరు ఎస్ఆర్ఎం పాఠశాలని, ప్రశాంత వాతావరణంలో కార్పోరేట్ అంగులతో విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ ఎస్ఆర్ఎం పాఠశాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ లో నిర్మించిన ఎస్ఆర్ఎం పాఠశాల ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కేసినేని శ్రీదేవి ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకొని ప్రశాంతంగా పరీక్షలు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించి పుట్టిన స్థలానికి పాఠశాలకు గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు ఎస్ఆర్ఎం పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల కు తక్కువ ఫీజుతో కార్పొరేట్ విద్యను అందించి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని యాజమాన్యాన్ని కోరారు కోదాడ పట్టణంలో కార్పొరేట్ పాఠశాలలకు పోటీపడి నిర్మించి విజయం అందిస్తున్నారని తెలిపారు




పాఠశాలలోఅనుభవం ఉన్న అధ్యాపకులతో విద్యను అందించి ఎన్నో విజయాలు సాధించిన పాఠశాల కరస్పాండెంట్ శ్రీదేవిని అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినిగావిద్యను అభ్యసించినప్పుడు కష్టాలు విద్యను ఏ విధంగా అభ్యసించారొ క్రమశిక్షణతో ఉండాలోపిల్లలకు తెలియజేశారు పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలకు మెమొంటోలు ప్రశంసా పత్రాలు అందజేశారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను పూలమాల సాలువతో సత్కరించారు ఈ కార్యక్ర మంలో కోదాడ మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ చైతన్య నాయక్ 8 వ వార్డు కౌన్సిలర్ రామ్ శెట్టి ఉదయశ్రీ శ్రీనివాస్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్, అధ్యాపక బృందం ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పశువులకు టీకాల పంపిణీ**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పనుల పరిశీలన**







**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 10**

పశువుల సంరక్షణకు పెంపకందారులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో పాల కేంద్రం ఆవరణలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాల కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో ఎన్ని పాడి పశువులు ఉన్నాయి? ఎన్ని లీటర్ల పాలు వస్తాయి? ఎక్కడ విక్రయిస్తారు అనే వివరాలను పాల కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా గ్రామంలో కొనసాగుతున్న పనులపై ఆరా తీశారు. అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. రోగాల బారిన పడిన పాడి పశువులు పాలు తక్కువ ఇస్తాయని వివరించారు. పాలు, పాల ఎగుమతుల పై ఆ ప్రభావం పడుతుందని స్పష్టం చేశారు. పెంపకందారులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. ఆ రోగాల బారి నుంచి తమ జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, జిల్లాలో 97 వేల జీవాలు ఉన్నాయని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది 26 టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ఆద్వర్యంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి .. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణ పనులు వేగంగా పనులు చేపట్టి.. జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధికారి ఆద్వర్యంలో యువతకు 5కే రన్, ఉపాధి కల్పన శాఖ ఆద్వర్యంలో జాబు మేళాలు చేపడుతారని కలెక్టర్ తెలిపారు. వ్యవ సాయ, విద్యాశాఖ, అటవీ శాఖ, డీఆర్డీఓ వివిధ శాఖల ఆద్వర్యంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న పనుల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గాలికుంటు వ్యాధి బారిన పడిన జీవాల శరీర ఉష్ణోగ్రత 104 ఎఫ్ – 1060ఎఫ్ పెరిగి పశువులు నీరసించి పోతాయని, పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని, వాటి నోరు అలాగే గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి, 24 గంటల్లో చితికిపోయి పొక్కులు, పుండ్లుగా మారి నొప్పి వలన పశువులు మేత నీరు తీసుకోక నీరసించి చనిపోయే ప్రమాదం ఉందని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. పశువుల పాకలను శుభ్రంగా ఉండాలని సూచించారు. టీకాలు వేసి గుర్తింపు కొరకు చెవి పోగు వేయించి ఆ వివరాలు భారత్ పశుధాన్ యాప్ లో నమోదు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ దూది మనీషా, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీడీఓ రాధ, పశు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై పుర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణ రావు**





**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 10**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. జూన్ 12వ వరకు నిర్వహించే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 12న కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై నేడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగా నైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామా పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులున్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీ లు , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లా లోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే ఫోటో ప్రదర్శనను కూడా వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్ల ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ

**మౌలిక సదుపాయాల మెరుగుదలకు అధికారులకు ఆదేశాలు**



**పాల్వంచ,మార్చి 10(మీడియాటుడే):**

జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మంగళవారం పాల్వంచ పట్టణంలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. బోధన విధానం, అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఐదో తరగతి విద్యార్థుల చదివే నైపుణ్యాన్ని పరీక్షించి వారి ప్రతిభను అభినందించారు.అనంతరం పాఠశాల మెస్, స్టోర్‌రూమ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను తనిఖీ చేసి భోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించారు. మెస్ మానిటర్లు, వంట సిబ్బందితో మాట్లాడి మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వంట సమయంలో పరిశుభ్రత పాటిస్తున్నందుకు సిబ్బందిని అభినందించారు. పాఠశాల గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాల అమరికను ప్రశంసించారు. విద్యార్థుల చదువుకు ఉపయోగపడే పుస్తకాలు అందించేందుకు సహకరిస్తానని తెలిపారు .పాఠశాలలోని మౌలిక సదుపాయాలపై అధికారులను ప్రశ్నించిన కలెక్టర్ మరుగుదొడ్ల తలుపుల మరమ్మత్తులు, డ్రైనేజీ సమస్య పరిష్కారం, డైనింగ్ హాల్‌లో విద్యార్థులకు బెంచీల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న పరిశుభ్రతను అభినందించారు.ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైతిలి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం వార్డు సమస్యలు పరిష్కరిస్తా: కొండ అరుణ లక్ష్మణ్

**జగిత్యాల మీడియా టుడే- మార్చ్ 10**



జగిత్యాల పట్టణంలో ని 48 వ వార్డులో మురికి కాలువలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుంది చేత్త, చెదారంమురికి కాలువ లో పేరుకుపోవడం వలన పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత చోటుచేసుకుని కాలనీవాసులకు ఇబ్బందికరంగా ఉంది. దీనిపై వెంటనే స్పందించిన స్థానిక కౌన్సిలర్ కొండ అరుణ లక్ష్మణ్ పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ కార్మికుల తో తొలగింప చేశారు.. వార్డులో ఎక్కడ కూడా అపరిశుభ్రత అనేది ఉండకుండా చూస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు ఉంటూ వారి సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# ఈవీఎం గోదాం వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 10 :**

జిల్లా కేంద్రశీ లోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా మాట్లాడుతూ. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ పుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ లక్ష్మి కిరణ్ ఆర్డీవో కె. మహేశ్వర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేనీ శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి దేవిశెట్టి నవీన్ కుమార్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెల్లి రవీందర్ బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి కలెక్టర్ మను చౌదరి




**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 10**

బాలికలు చదువులో ముందుండి అన్నిరంగాలలో రాణించాలని అందుకు అవసరమైన సహాయ సహాకారం ప్రభుత్వం అందిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఉచితంగా బాలికలకు 100 సైకిళ్లు అందించే కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బాలికలకు సైకిళ్ల ను పంపిణి చేసారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతూ వంద శాతం హాజరు ఉన్న బాలికలకు మంజూరు చేసి, మంగళవారం 21 మంది విద్యార్థినులకు సైకిళ్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎస్బిఐరీజినల్ మేనేజర్, డిఈఓ విజయ కుమారి, విద్యార్థనులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

**మామిడి రామారావు. కౌన్సిలర్**

**కోదాడ, మార్చి 10 (మీడియా టుడే)–:**



సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ 10వ వార్డు కౌన్సిలర్ మామిడి రామారావు అన్నారు. మంగళవారం కొమరబండ సెంటర్లో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి అని తెలిపారు.ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ఆయన పే ర్కొన్నారు.అనంతరం ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బత్తుల కృష్ణ, షేక్ నాగుల్, మురళి, జలంధర్, రమేష్, నాగరాజు, బీముడు, గోపి, గోపి గౌడ్, నరేష్, వెంకన్న, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ - -అట్టహాసంగా మున్సిపల్ చైర్మెన్ పదవి స్వీకరణ కార్యక్రమం.**

**-దశాబ్దాల తర్వాత హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం సంతోషం**

**-అంబేద్కర్ చౌక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ..**

**-హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్.**







**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 10 :** హుజూరాబాద్ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధికి తామంతా కట్టుబడి ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం రోజున హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి పొన్నం, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.మార్గ మద్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాజేశ్వర్ రావు,జగ్ జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కొన్నేళ్ళ నుండి హుజురాబాద్ ప్రాంతంతో మంచి సంబంధాలు కలిగిన పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతానికి పెద్దన్న పాత్ర పోషించాలని ఎంపీగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,అటు హుస్నాబాద్ ఇటు హుజురాబాద్ ను రెండు కళ్లతో చూస్తూ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.డిసీసీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హయంలో హుజురాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేశామని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ లో పార్టీలకు అతీతంగా హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సొంతం చేసుకుంటుందని నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు.అనంతరం పొన్నం మాట్లాడుతూ హుజురాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ సహకరిస్తామని తన మాటగా ప్రత్యేకంగా చెప్పారని,ఎన్నికల వరకే రాజకీయాలని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని పిలుపునిచ్చారు.హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం 300 కోట్ల ప్రతిపాదనలు ఇచ్చారని,ఎంపీ సహకారంతో అభివృద్ధి చేస్తామని,మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం దోహదం చేస్తోందని అన్నారు.సీఎం రేవంత్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఒక్కో హామీని నెరవేరుస్తున్నాం అన్నారు.హుజురాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,పర్యావరణం పచ్చదనంగా ఉంటేనే మానవ మనుగడ బాగుంటుందన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపులను ప్రభుత్వం పక్షాన ఏర్పాటు చేస్తున్నామని,ప్రజలంతా అన్ని రకాల టెస్టులు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని అన్నారు.వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించి అందరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్,మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సయ్యద్,మున్సిపల్ అధికారులు,30 వార్డులు కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

# 2027 గోదావరి పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లు

**- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం**





**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 10,మీడియా టుడే.**

హైదరాబాద్,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం 2027 గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు అధ్యక్షత వహించగా, రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను భక్తులకు సౌకర్యవంతంగా, భద్రంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా పుష్కర ఘాట్ల అభివృద్ధి, తాగునీటి సదుపాయం, పారిశు ధ్యం, రవాణా సౌకర్యాలు, భక్తుల కోసం అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు వంటి అంశాలపై ఆయా శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రానున్న గోదావరి పుష్కరాలను ఆధ్యాత్మిక వైభవంతో, భక్తి భావంతో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రత్యేకంగా క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.దేవాదాయ శాఖ పరంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుంచి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక ప్రాంతంలో బాసర, ధర్మపురి, మంథని, కాళేశ్వరం, భద్రాచలం వంటి అనేక ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాలు ఉన్నాయని తెలిపారు.పుష్కరాల సందర్భంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. దేవాలయాల వద్ద పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, భక్తుల రాకపోకల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.గోదావరి నదిని తెలంగాణ గంగా గా భావించే ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాన్ని గౌరవిస్తూ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మంత్రులు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్‌తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ నాయకుడు సంపత్ యాదవ్ కుటుంబాన్ని

# పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు ,మార్చి 10(మీడియా టుడే):** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చేపూరి సంపత్ యాదవ్ గారి సతీమణి చేపూరి సరస్వతి ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించగా,విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా సరస్వతి చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించి ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.సరస్వతి మరణం కుటుంబానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు .కుటుంబ సభ్యులు ఈ దుఃఖాన్ని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు,పోలమూరి రాజు గారు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు,,జర్పుల జగన్ ,మహబూబ్ ,కొర్లకుంట అప్పారావు,కుమార స్వామి,సురేష్,సైదా నాయుడు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళళ్ళపల్లె కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా గుర్రాల రాజయ్య నియామకం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 10**

ఇల్లంతకుంట మండలం తాళ్ళళ్ళపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా గుర్రాల రాజయ్య తండ్రి: ఓదయ్య ను మంగ ళవారం రోజు మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నియామక పత్రం అందజేసిన మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పెద్దలకు, నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల కనకరాజు, ఉప సర్పంచ్ గొర్ల కమలాకర్ యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ మూడపల్లి చందు, జిల్లా యాదవ సంఘం నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్, కోలుపుల సందీప్ పెద లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మాజీ సర్పంచ్ చేరాల మనోహర్ చేరిక



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 10 :** మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేరాల మనోహర్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితెల ప్రణవ్ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరినట్టుగా మనోహర్ తెలిపారు . ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కాశిరెడ్డి రామకృష్ణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, బండారి సదానందం, కాజీపేట శ్రీనివాస్, పొద్దుటూరు స్వామి రెడ్డి ,విల్సన్ సంపత్ గౌడ్, చేరాల హరికృష్ణ ,సురా కంటి తిరుపతిరెడ్డి, బైరవైన సదానందం ,గౌతం రెడ్డి ,నానాజీ ,చేరాలు, కుర్రే రవి తదితరులు పాల్గొన్నారు

## శాతవాహన కామర్స్ కళాశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి




శాతవాహన విశ్వవిద్యాలయంలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లోని జాతీయ సేవా పథకం యూనిట్-3 ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హరికాంత్ మాట్లాడుతూ స్త్రీల విద్య కొరకు , సమానత్వం కొరకు , హక్కుల కొరకు పోరాడడానికి నడుం బిగించిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. సమాజంలో ఆమెకు ఎందరు ఎన్నో అవరోధాలు సృష్టించినప్పటికీ మొక్కవోని ఆత్మధైర్యంతో ముందుకు వెళ్లి స్త్రీల అభ్యున్నతి కొరకు పాటుపడిందన్నారు . మహిళా సాధికారికతకై పోరాడిన ధీర వనితే సావిత్రి భాయ్ పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.వి. శ్రీ రంగప్రసాద్, అధ్యాపక సభ్యులు డాక్టర్ టి. కృష్ణ కుమార్, డాక్టర్ ఎం. మనోజ్ కుమార్, డాక్టర్ బి. నరేష్, డాక్టర్ బి. పరశురాములు, శ్రీమతి కె. సావిత్రి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు. మహిళా విద్య, సామాజిక సంస్కరణలకు ఆమె చేసిన మార్గదర్శక కృషికి నివాళు లర్పించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. తిరుపతి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విశారదన్ మహారాజ్‌ను బేషరతుగా విడుదల చేయాలి



**కోదాడ, మార్చి 10 (మీడియా టుడే)-:** ఖమ్మం వెలుగుమట్ల భూబాధితుల కోసం నిరాహారదీక్ష చేస్తున్న డా. విశారదన్ మహారాజ్ ను మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా తీసుకెళ్లిన పోలీసులు వెంటనే విడుదల చేయాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. బాధితుల పక్షాన ప్రజాస్వామ్య పద్దతిలో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న విశారదన్ మహారాజ్ ను దౌర్జన్యంగా, బలవంతంగా, అప్రజాస్వామికంగా పోలీసులు తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామిక దేశంలో అణచివేత విధానాలకు, నియంతృత్వ ధోరణులకు తావులేదన్న సత్యాన్ని పాలకులు గ్రహించి తక్షణమే విశారదన్ మహారాజ్ ను బేషరతుగా విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే పాయం పై అసత్య ప్రచారం సిగ్గుమాలిన పని

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్



**మణుగూరు ,మార్చి 10(మీడియా టుడే):** మణుగూరు బీసీ గురుకుల పాఠశాల విద్యార్థుల అనారోగ్య ఘటనపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేయడం సిగ్గుమాలిన పని అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ మండిపడ్డారు. విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారనే సమాచారం అందిన వెంటనే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు 100 పడకల ఏరియా ఆసుపత్రికి చేరుకుని వైద్యులతో, జిల్లా వైద్య అధికారులతో సమన్వయం చేస్తూ చికిత్సపై పర్యవేక్షణ చేశారని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గురుకుల హాస్టల్ సిబ్బందితో మాట్లాడి ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఆసుపత్రి, హాస్టల్‌ను పలుమార్లు సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ ఎమ్మెల్యే అండగా నిలిచారని తెలిపారు. అయితే విద్యార్థులు కోలుకుని డిశ్చార్జ్ అవుతున్న సమయంలో మాత్రమే ఆసుపత్రికి వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ఉనికి కోసం హంగామా చేసి ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం తగదన్నారు. పాయం వెంకటేశ్వర్లు పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలను ప్రజలు నమ్మరని, రాజకీయ ప్రయోజనాల కోసం పిల్లల ఆరోగ్యాన్ని కూడా ఉపయోగించుకోవడం దురదృష్టకరమని పీరినాకి నవీన్ అన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పంపిణీ




**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మార్చ్ 10)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రోత్సాహం అందించే ఉద్దేశంతో "ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్" ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ నిర్వహించారు. గూడూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు బాలికల, మచ్చర్ల, అయోధ్యపురం, తీగల వేణి పాఠశాలలతో పాటు కేజీబీవీ బ్రాహ్మణపల్లి పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గూడూరు మండల విద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ, ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తూ విద్యారంగంలో సేవ చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు విద్యను ఆయుధంగా చేసుకుని అన్ని రంగాల్లో రాణించాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గోపీనాథ్ మాట్లాడుతూ, విద్య ద్వారానే పేదరికాన్ని జయించవచ్చని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గూడూరు మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సంతోష్, ఉపాధ్యాయుడు నునావత్ వీరన్న, జాటోత్ వివేకానంద కుమార్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు సుజాత, సయ్యద్ అలీ, మంగీలాల్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు సర్పంచ్ మండవ వెంకటాద్రి



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 10 కోదాడ (మునగాల)** మునగాల మండలం కలకోవ గ్రామంలో మంగళవారం సర్పంచ్ వెంకటాద్రి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అంటూ పిల్లల బాగోవులు ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు ఎలాంటి అవసరం ఉన్న నా సృష్టికి తీసుకురావాలని అన్నారు, తనంతరం క్లాస్ రూమ్ లో పిలగాలకు బోధన తరగతులు నిర్వహించినారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు .మల్లీశ్వరి.దినేష్ .రాజేంద్రప్రసాద్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

## గొర్రెల కాపరి చింతకాయల అరుణ్ కుమార్ ని ప్రభుత్వం ఆదుకోవాలి



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 10 కోదాడ (మునగాల)** మున గాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన చింతకాయల అరుణ్ కుమార్ అనే గొర్రెల కాపరి మంగళవారం గ్రామ సమీపంలో తన గొర్రెలను మేపుతూ కొక్కిరేణి చెరువులో నీటిని తాపేందుకు తీసుకువెళ్లగా అప్పటికే చెరువులో వ్యవసాయ మోటార్లకు ఉన్న విద్యుత్ వైర్ నీళ్లలో పడి చెరువు నీటిలో విద్యుత్ సరఫరా అవుతుండగా మంచినీళ్లు తాగుతున్న 23 గొర్రెలు విద్యుత్ శాఖకు గురై మరణించాయి, మరణించిన గొర్రెల విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని గొర్రెల కాపరి అరుణ్ కుమార్ విలపిస్తూ తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు,

# తంగళ్లపల్లి మానేరు బ్రిడ్జిపై రైతులు ధర్నా





**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్.మీడియా టుడే : మార్చి 10** సిరిసిల్ల జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న తంగళ్లపల్లి మండలం 11వ ప్యాకేజీ కింద ఎల్ ఎం -6, ఎల్ ఎం -4 కెనాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తంగళ్లపల్లి మండల రైతులు మంగళవారం ధర్నా చేపట్టారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నాకు బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, నాయకులు మద్దతు పలికి ధర్నాలో పాల్గొన్నారు. పోలీసులు ధర్నా చేస్తున్న రైతులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ తంగళ్లపల్లి 11వ ప్యాకేజీ రంగనాయక సాగర్ ద్వారా కెనాల్ నిర్మాణ పనులకు రూ. 3 కోట్లు నిధులు కేటాయించిన పనులు చేపట్టకపోవడం పట్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రెడ్డబోయిన గోపి అన్నారు. తంగళ్లపల్లి మండలంలో సుమారు 15 గ్రామాలకు నీరందించే కెనాల్ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం .. స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ కెనాల్ నిర్మాణం ద్వారా 10 వేల ఎకరాలకు సాగు నీరందుతుందని, అన్నారు రైతులను గోస ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. దీనిపై కెటిఆర్ కూడా మౌనం వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరైనా కూడా భూసేకరణ పనులు చేపట్టలేదని విరుచుకుపడ్డారు. రైతుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ నిర్లక్ష్యం చేయడంపై దుయ్యబట్టారు. కెనాల్ నిర్మాణం కోసం రైతులు దీక్షా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు , రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.

## వరంగల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 10,మీడియా టుడే.** వరంగల్,జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వరంగల్‌లో హెచ్‌పీవీ (హ్యూమ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. సాంబశివరావు అనుమతితో మంగళవారం ఎంజీఎం ఆసుపత్రిలో ఈ కార్యక్రమాన్ని జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్, ఆర్ఎంఓ డాక్టర్ మధుకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ 14 సంవత్సరాల పైబడిన, 15 సంవత్సరాల లోపు వయస్సు గల కౌమార దశ ఆడపిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ టీకా తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే అవకాశాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కౌమార దశ ఆడపిల్ల వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహాయంతో యూ-విన్ పోర్టల్‌లో నమోదు చేసుకొని ఈ వ్యాక్సినేషన్ తీసుకోవాలని సూచించారు. దీనివల్ల భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని చెప్పారు. వరంగల్ జిల్లాలో మొత్తం 9,824 మంది అర్హులుగా గుర్తించబడినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నర్సంపేట, సీకేఎం ఆసుపత్రి, ఎంజీఎం ఆసుపత్రి వరంగల్, ఏరియా ఆసుపత్రి వర్ధన్నపేటలలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా కొనసాగించనున్నట్లు వివరించారు. ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవగాహన పొందుతూ వ్యాధి నిరోధక టీకాలు స్వచ్ఛందంగా తీసుకోవాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి బాలికకు ఈ వ్యాక్సినేషన్ అందేలా వారు తమ పాత్ర పోషించాలని అన్నారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైందని, దీనిని తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు క్యాన్సర్ కారణంగా జరిగే మరణాలను కూడా తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమం ప్రారంభమైన తొలి రోజు ఆరుగురు బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ మధుకర్, స్థానిక వైద్యాధికారులు, సంబంధిత డాక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వ్యాక్సిన్ పొందిన కౌమార దశ బాలికలు, ప్రజలు పాల్గొన్నారు


## ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై డీఎంహెచ్‌ఓ సమీక్ష

### 17 మంది విద్యార్థులు అస్వస్థత, 16 మందికి ఆసుపత్రిలో చికిత్స



**మణుగూరు ,మార్చి 10(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తుకారాం రాథోడ్ మణు గూరు ఏరియా ఆసు పత్రిని సందర్శించి ఎంజే పీటీసీ బీసీ హాస్టల్‌లో జరి గిన ఫుడ్ పాయిజనింగ్ ఘట నపై సమీక్ష నిర్వహించారు. ఈ ఘటనలో మొత్తం 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. వారిలో 16 మందిని మణుగూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించగా, ఒక విద్యార్థికి ప్రాథమిక చికిత్స అందించి హాస్టల్‌కు పంపించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని అధికారులు తెలిపారు. వారిని ఏరియా ఆసుపత్రి బాల వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ విద్యార్థులతో మాట్లాడి వారు తీసుకున్న ఆహారం, వారికి వచ్చిన లక్షణాలపై వివరాలు తెలుసుకున్నారు. ఎక్కువగా విద్యార్థులు వాంతులు,కడుపునొప్పి సమస్యలతో బాధపడు తున్నట్లు గుర్తించారు. అనంతరం మణుగూరులోని ఎంజేపీటీసీ బీసీ హాస్టల్‌ను సంద ర్శించి అక్కడ ఆర్‌బీఎస్‌కే బృందాలు, పీహెచ్‌సీ మణు గూరు వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. హాస్టల్‌లో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే సమీప వైద్య అధికారులకు సమాచారం అందించాలని, అవసరమైతే తక్షణ ప్రథమ చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందికి డీఎంహెచ్‌ఓ సూచించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## 12 టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా డాక్టర్ కవ్వంపల్లి పదవీ స్వీకారం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 10 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగం చైర్మన్ గా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం పదవీ స్వీకారం చేయనున్నారు. గాంధీభవన్ లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నారు. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మధ్యాహ్నం 12 గంటలకు గన్ పార్క్ నుంచి గాంధీ భవన్ వరకు ర్యాలీ సాగుతుంది. అనంతరం టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ గా పదవీ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని, అలాగే మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుంచి పార్టీ ఎస్సీ సెల్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

## పుస్తకాలు,సామాగ్రిని సక్రమంగా ఉంచుకోవాలి

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి



**నేలకొండపల్లి మార్చి10 మీడియా టుడే** కళాశాలలోని సమాగ్రిని, పుస్తకాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని అధ్యాపకులను, విద్యార్థులను ఆదేశించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 10 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలోని తరగతి గదులను శుభ్రం చేశారు. ఆయా గదులలోని బెంచీలు, బల్లలు, కుర్చీలు ఆఫీస్ లోని ఫర్నీచర్, సైన్స్ విభాగాలకు చెందిన ప్రయోగశాలల ఉపకరణాలు, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను సిబ్బంది, విద్యార్థులు లెక్కించి క్రమపద్ధతిలో అమర్చారు. అనంతరం కళాశాలలోని అన్ని విభాగాలను సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల కార్యాలయం, తరగతి గదులను, గ్రంథాలయాన్ని, ల్యాబులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు, సిబ్బందికి సూచించారు. ప్రతి విద్యార్థి తన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన సర్పంచ్


## మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్



( మీడియా టుడే గరిడేపల్లి)

99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపును గరిడేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి తాసిల్దార్ స్రవంతి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ , వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లు, ఉప సర్పంచ్ శ్రీ మాతంగి సంజీవ , కార్యదర్శి జి . నాగేశ్వరావు గ, ఏఎన్ఎం లు , ఆశ వర్కర్లు, పీహెచ్ సి ఆఫీస్ స్టాఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘన సన్మానం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 10:**
రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ను, నాయకులను వందేమాతరం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యువత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, నాయకులు తురగ శ్రీధర్, మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, యూత్ సభ్యులు లింగంపెల్లి శంకర్, చింతకుంట రాజేష్, చిలుక సత్యానంద్, బద్దినపెల్లి ప్రశాంత్, కుంచాలు ప్రవీణ్, ఆడేపు మనోజ్, భీమనాతి రాజు, మిట్టపల్లి శ్రీనాథ్, వాసాల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ


( మీడియా టుడే గరిడేపల్లి )



నేరేడుచర్ల స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముప్పాల సువర్ణ అధ్యక్షత వహించారు.లయన్ ఏదుల అంజిరెడ్డి సుమారు రూ. 6,000 విలువైన క్రీడా పరికరాలను తన ఆర్థిక సహకారంతో విద్యార్థులకు అందజేశారు.ఆకాంక్ష: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులు క్రీడల్లో రాణించి, శారీరక దృఢత్వంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలని అంజిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు చల్లా ప్రభాకర్ రెడ్డి, జిలకర రామస్వామి, కందిబండ శ్రీనివాస్, బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి

## సూపర్డెంట్ బి మల్లికార్జున్ రెడ్డి



( మీడియా టుడే గరిడేపల్లి )

గరిడేపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో, సావిత్రిబాయి ఫోటోకు పూలమాలవేసి భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయివర్ధంతి సందర్భంగా,మండల,సూపర్డెంట్ బి మల్లికార్జున్ రెడ్డి, మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి నివాళి అర్పించారు ఆమె చేసిన దేశ సేవ మరువరానిది అన్నారు సమాజంలో మహిళ సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి, అన్నారు మహిళలకు విద్య నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించి తొలి మహిళ పాఠశాలను ప్రారంభించి సంఘసంస్కర్త సావిత్రిబాయి అన్నారు తన భర్త జ్యోతి రావు పూలే అడుగుజాడలో నడిచిన వీరనారి సావిత్రిబాయి పూలే అన్నారు ఆమె యొక్క త్యాగం భవిష్యత్తు తరాల వారు తెలుసుకో వాలన్నారు వారి చరిత్రను మన దేశ పుస్తకాలలో రాసి ఉన్న జ్ఞాపకాలను మన జాతి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,షేక్ మొహీనుద్దీన్, సీనియర్ అసిస్టెంట్, ఎం పి ఓ ఇబ్రహం, ఏ పీ ఓ సురేష్, జూనియర్ అసిస్టెంట్ సహస్రద్, ఈసీ సుజాత మండల ప్రజా పరిషత్ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది వార్డు మెంబర్లు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు

## గ్రంథాలయాలువిజ్ఞాన భాండాగారాలు - మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు



**నేలకొండపల్లి మార్చి10 మీడియా టుడే**
నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984- 89 విద్యా సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మంగ ళవారం ఘనంగా నిర్వహిం చారు. పూర్వ విద్యార్థుల సహకారంతో రెండు లక్షల రూపాయలతో పాఠశాలలో ఏర్పాటు చేసిన భక్త రామదాసు స్మారక గ్రంథాలయాన్ని నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, చదువు నేర్పిన గురువులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ప్రస్తుత వారి వృత్తి, ప్రవృత్తి, కుటుంబ పరిస్థితులను తెలియజేస్తూ అనుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు మాట్లాడుతూ నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1984- 89 విద్యాసంవత్సరాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా అభివృద్ధి చేయడంలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను మరింతమెరుగు పరుచుకునేందుకు పాఠశాలలో రెండు లక్షల రూపాయలతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు తమ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని నిత్యం సద్వినియోగం చేసుకుంటూ తమ ప్రతిభ సామర్థ్యాలను మరింత పెంచుకుంటూ తాము ఎంచుకున్న రంగంలో రాణిస్తూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిద్ధార్థ యోగా ఆశ్రమం ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్రరావు, నాటి ఉపాధ్యాయులు ప్రస్తుత రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గండికోట భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, గురువులు రాజు, సుధా, ఝాన్సీ, ప్రభాకర్, గుప్తా, పూర్వ విద్యార్థులు కొరవెల్లి శ్రీనివాసరావు, రాయపూడి పురుషోత్తం, గెల్ల లక్ష్మీనారాయణ, ములుగు రాఘవేంద్రరావు, మల్లికార్జున్, శ్రీనివాసరావు, కనపర్తి పాపారావు, విజయ్ సింగ్, అజయ్ సింగ్, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రమీల, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ల మల్కాపురం విద్యార్థులకు ట్రైనింగ్ ఆఫ్ స్కూల్

## ప్రధానోపాధ్యాయులు నూకల సైదిరెడ్డి

( మీడియా టుడే గరిడేపల్లి )

గరిడేపల్లి మండల పరిధిలోని ట్రైనింగ్ ఆఫ్, స్కూల్,ర్యక్రమంలో భాగంగా (యశీ పి యు పి ఎస్), తాళ్ల మల్కాపురం విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సమీప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కీతవారిగూడెం ను సందర్శించనైనది. జడ్పి పి హెచ్ ఎస్, కీతవారిగూడెం ప్రధానోపాధ్యాయురాలు ముప్పాళ్ళ.సువర్ణ మేడం మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్శనలో భాగంగా ఉన్నత పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులను సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం తో పాటు ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణాన్ని పరిశీలించనైనది. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల విద్యాధికారి పానుగోతు. చత్రు నాయక్ జడ్పీహెచ్ఎస్, కీతవారిగూడెం ప్రధానోపాధ్యాయురాలు ముప్పాళ్ళ.సువర్ణ




(యం పి యుపి ఎస్ తాళ్ల మల్కాపురం ప్రధానోపాధ్యాయులు నూకల.సైదిరెడ్డి ఉపాధ్యాయులు మరియు( సి ఆర్ పి ) లు పాల్గొనడం జరిగింది.

# పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**కలెక్టర్ అంకిత్ - మార్చి 14 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు**

**జిల్లా వ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు - 12,731 రెగ్యులర్, 404 ప్రైవేట్ అభ్యర్థులు హాజరు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి10(మీడియా టుడే):**
మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పరీక్షలు కావడంతో నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కూర్చోవడానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని చెప్పారు.పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా, భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 అమలు చేయడంతో పాటు జిరాక్స్ కేంద్రాలపై నియంత్రణ ఉండాలని ఆదేశించారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాలు కల్పించాలని, వైద్యశాఖ అధికారులు అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డిపిఓ సుధీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలు నూతన సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలి

## ఏడిఆర్ డాక్టర్ ఎల్. కృష్ణ

( మీడియా టుడేగరిడేపల్లి )

రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు శాస్త్రవేత్తలు నిరంతరం కృషి చేయాలని దక్షిణ తెలంగాణ మండలం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (ఆర్ ఏ ఆర్ ఎస్-పాలెం) అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ (ఏ డి ఆర్) డాక్టర్ ఎల్. కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం గడ్డిపల్లిలోని కేవీకే ఆవరణలో నిర్వహించిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు, ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ విధానాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.



ఈ సందర్భంగా కేవీకే హెడ్ ఇంచార్జి డి. నరేష్ 2025-26 సంవత్సరానికి గాను చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం రవీందర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఉద్యాన అధికారి మహేష్, వివిధ విభాగాల శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



**మీడియా టుడే మధిర:**
పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు నవశకం ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగింది. ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్థానిక గ్రామ సర్పంచి బొగ్గులు గోవర్ధన్ రెడ్డి చేతుల మీదిగా నవశకం అధ్యక్షులు మేకల రమేష్ వితరణతో మంగళవారం ప్యాడ్లు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ దాతృత్వంతో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయటం అభినందనీయమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, నవశకం మండల అధ్యక్షులు మారాబత్తుల మోహన్ రావు, కర్నాటి సుధాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో కొండ లక్ష్మణ్ ప్రత్యేక పూజలు



**జగిత్యాల మీడియా టుడే మార్చ్ 10**

జగిత్యాల రూరల్ మండలం తక్కలపల్లి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు,పట్నాల మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన కేల్ గ్రూప్స్ అధినేత కొండ లక్ష్మణ్ గారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిరి లచ్చయ్య వార్డ్ మెంబర్ నారపాక రాజేశం దాసరి చందు దాసరి నాగేష్ దాసరి శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు సంఘ సభ్యులు మహిళలు భక్తుల తదితరులు ఉన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ కి బుధవారం ఇద్దరు ఐఏఎస్ అధికారుల రాక




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , మీడియా టుడే , మార్చి 10 ,**

బుధవారం కరీంనగర్ పట్టణంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కు సంబంధించినఅకాడమిక్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రానా ఐఏఎస్, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శ్రీమతి ఏ శ్రీ దేవసేన ఐఏఎస్ ముఖ్య అతిధులు గా రానున్నారు.

## శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలి



**రాయికల్-మీడియా టుడే-మార్చి 10:**

విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని సర్పంచి తలారి నాగమణి అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రమశిక్షణ అలవార్చుకోవాలని. మంచి మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలువాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఎపిపిసి చైర్మన్ శ్యామల, నాయకులు తలారి రాజేష్, ఉపాధ్యాయులు వేముల మధు, కల్వకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం, కొండూరి రజనీకాంత్, రాపర్తి నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సినియర్ కాంగ్రెస్ నేత నాగుల రాముగౌడ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 10 :**

కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాలుగా కీలకంగా పని చేస్తున్న నాగుల రాము గౌడ్ ఇటీవల 27వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే.. కాంగ్రెస్ పార్టీనీ వీడి మంగళవారం రోజు వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోని బి అర్ ఎస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన రాముగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోక కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని పార్టీలో చేరానని అన్నారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. వారి వెంట సీనియర్ నాయకులు గజనందరావు, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, నాయకులు పెద్ది రాజు, రాంపెల్లి రాంబాబు, మెండే రాజు, మణికంఠ, హరీష్, శివ తదితరులు ఉన్నారు.

# ఘన సన్మానం




**రాయికల్-మీడియా టుడే-మార్చి 10:**

రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ను, నాయకులను వందేమాతరం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యువత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రాకేష్ నాయక్, పుర్రె శ్రీధర్, ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, నాయకులు మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, యూత్ సభ్యులు లింగంపెల్లి శంకర్, చింతకుంట రాజేష్, చిలుక సత్యానంద్, బద్దినపెల్లి ప్రశాంత్, కుంచాల ప్రవీణ్, ఆడేపు మనోజ్, భీమనాతి రాజు, మిట్టపల్లి శ్రీనాథ్, వాసాల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**తాట్లవాయి పాఠశాలలో**

మండలంలోని తాట్లవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాలెపు రక్షిత విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులు సాదించి తల్లితండ్రులకు, గురువులకు, గ్రామానికి మంచిపేరు తేవాలని...మన పాఠశాల నుంచి మండలంలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి 10వేల రూపాయల నగదు బహుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారుపాక నారాయణ, కార్యదర్శి తిరుమల్ నాయక్, ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్, విఎస్ఎస్ చైర్మన్ ఆకుల శేఖర్, నాయకులు రాగి శ్రీనివాస్, పాలేపు సురేష్, చిట్యాల గంగాధర్, రాజోల్ల మహిపాల్, చిట్యాల మల్లేశం, నూతికట్ల సత్యం, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యే సమాజ విముక్తికి మొదటి అడుగు

## భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా


**నేలకొండపల్లి మార్చి 10 మీడియా టుడే**

జననంపోరాటంత్యాగం స్త్రీ విముక్తి కోసం అఖండ పోరాటంఈ రోజు భారతదేశ సామాజిక చరిత్రలో మహత్తర స్థానం కలిగిన మహానుభావురాలుసావిత్రిబాయి పూలే వర్ధంతి.సమాజంలో అణగారినవారికి, ముఖ్యంగా మహిళలకు విద్య అనే వెలుగును అందించిన గొప్ప విప్లవకారిణి సావిత్రిబాయి పూలే .సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని నైగావ్ గ్రామంలో జన్మించారు. చిన్న వయసులోనే జ్యోతిరావు పూలే వివాహం చేసుకున్నారు. ఆ కాలంలో మహిళలకు విద్యను నిషేధించిన సమాజంలో, ఆమె భర్త ప్రోత్సాహంతో చదువు నేర్చుకొని తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసిన మహనీయుల సావిత్రిబాయి పూలే. భారతదేశంలోతొలి మహిళా గురువు1848లో పుణే నగరంలో బాలికల కోసం భారతదేశంలో తొలి సారిగా పాఠశాలను ప్రారంభించారు.ఆ కాలంలో మహిళలు చదవకూడదని, పాఠశాలకు వెళ్లకూడదని తీవ్రంగా వ్యతిరేకత ఉన్నప్పటికీ సావిత్రిబాయి వెనుకడుగు వేయలేదు.ఆమె పాఠశాలకు వెళు తున్నప్పుడు కొందరు కులవాదులు ఆమెపైమట్టిరాళ్లు.పేడ.విసి హేళన చేశారు . అయినా ఆమె తన భుజంపై ఒక అదనపు చీర తీసుకెళ్లి పాఠశాలకు చేరుకున్నాక మార్చుకుని బోధన కొనసాగించే వారు. ఇది ఆమె సంకల్పం ఎంత గొప్పదో చూపిస్తుంది.సామాజిక సంస్కరణలో పోరాటంసావిత్రిబాయి పూలే కేవలం గురువే కాదు, గొప్ప సామాజిక సంస్కర్త కూడా.

**ఆమె చేసిన ముఖ్యమైన సేవలు**

**బాలికల విద్యకుశ్రీకారంచుట్టింది**

దళితులు అణగారిన వర్గాలకు విద్య అందించించారు.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారువిధవలకు ఆశ్రయం కల్పించారు.గర్భిణీ విధవలు ఆత్మహత్యలు చేసుకోకుండా “బాలహత్య నిరోధక గృహం” స్థాపించిసమానత్వం, మానవత్వం కోసం జీవితాంతం పోరాటం చేసిందిఆమె రచయిత్రి కూడా.మహిళల స్వేచ్ఛ, సమానత్వం గురించి కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఆమెత్యాగం మరణం.1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి వ్యాపించినప్పుడు, బాధితులను రక్షించడానికి సావిత్రిబాయి స్వయంగా ముందుకు వచ్చారు. ఒక ప్లేగు బాధిత బాలుడిని తన భుజాలపై మోసుకుని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అదే సేవా కార్యక్రమంలో ఆమెకు కూడా ప్లేగు సోకి 1897 మార్చి 10న ఆమె పరమపదించారు.అంటే చివరి శ్వాస వరకు కూడా ఆమె మానవత్వం కోసం సేవ చేసిన గొప్ప మహనీయురాలు .ఆమె సందేశంసావిత్రిబాయి పూలే జీవితమంతా ఒక గొప్ప సందేశం చెబుతుంది:విద్య లేకుండా స్వేచ్ఛ లేదు.సమానత్వం కోసం పోరాటం ఆగకూడదు.ఈ రోజు మహిళలు చదువుకుంటూ, సమాజంలో ముందుకు సాగుతున్న ప్రతి అడుగులో సావిత్రిబాయి పూలే పోరాటం, త్యాగం, ధైర్యం ప్రతిబింబిస్తోంది.వర్ధంతి సందర్భంగా మన ప్రతిజ్ఞ సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత.విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం మనం కట్టుబడి పనిచేద్దాం. సావిత్రిబాయి పూలే కి ఘనమైన నివాళులు



(భైరం ప్రసాదరావు ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ నేలకొండపల్లి

# ఖానాపురం మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

## మరుమూల గ్రామాల్లో ప్రజలకు అండగా నిలుస్తున్నగ్రామీణ వైద్యులు




**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 10,మీడియా టుడే.**

ఖానాపురం మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గులాం బాబా, ప్రధాన కార్యదర్శిగా కే. భరత్ కుమార్, ఉపాధ్యక్షుడిగా అంకుశవాలి, కోశాధికారిగా డి. వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా కే. పిచ్చిరెడ్డి, ఎం. రాజు, కె. వెంకటేశ్వర్లు, శ్రీరాములు బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని అనుభవిద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్ నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ. వెంకట్ నారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మరుమూల గ్రామాల్లో ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులో లేని సందర్భాల్లో గ్రామీణ వైద్యులు ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలు అందిస్తూ అనేకమంది ప్రాణాలను కాపాడుతున్నారని పేర్కొన్నారు.గత ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలుస్తున్న ఆర్ఎంపీ వైద్యులు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో ముఖ్య భాగమని తెలిపారు. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు తక్షణ సహాయం అందించడం, అవసరమైన మందులు ఇవ్వడం, పరిస్థితి తీవ్రమైతే ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేలా సూచనలు చేయడం వంటి సేవలను గ్రామీణ వైద్యులు నిబద్ధతతో నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కంప్యూటర్ యుగంలో గుడి లేదా బడి లేని గ్రామాలు ఉండవచ్చు కానీ, గ్రామీణ వైద్యుడు లేని గ్రామం దాదాపుగా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎప్పుడైనా అందుబాటులో ఉండి సేవలందించే గ్రామీణ వైద్యులను నిర్మూలించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. అయితే గ్రామీణ వైద్యులు తమ పరిమితులు దాటి చికిత్స చేయకుండా, రోగుల పరిస్థితిని బట్టి తగిన సలహాలు ఇచ్చి ప్రభుత్వ దవాఖానలకు పంపించాలని సూచించారు.గ్రామీణ వైద్యులపై కేసుల పేరుతో ఒత్తిడి తేవడం బాధాకరమని, వారిని సరైన విధంగా ప్రోత్సహిస్తూ ఆరోగ్య రంగంలో భాగస్వాములుగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణలో వారి సేవలు మరింత అవసరమని తెలిపారు.ఖానాపురం మండల గ్రామీణ వైద్యుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడం అభినందనీయమని పేర్కొంటూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ వైద్యులు సేవాభావంతో ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తూ సమాజానికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రామీణ వైద్యులు జానీ మియా, వీరస్వామి, యాకుబ్ అలీ, అంకుశవాలి, భద్రయ్య, డి. శ్రీనివాస్, ఐలయ్య, ఇబ్రహీం, వీరన్న, మధు, అనిల్, ఎన్. వెంకన్న, యాకాంతం, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామీణ వైద్యుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# బీసీ స్టడీ సర్కిల్ లోఘనంగా సావిత్రి బాయి పూలే 129వ, వర్ధంతి వేడుకలు

**- చదువుల తల్లి తొలితరం ఉపాధ్యాయురాలు పూలె దంపతులకు**

**భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలి**

**బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే :మార్చి 10:**

సిరిసిల్ల పట్టణ కేంద్రం లో చదువుల తల్లి తొలితర భారతదేశం ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129 వ, వర్ధంతి వేడుకలు బీసీ స్టడీ సర్కిల్లో డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, స్త్రీల విద్య అభివృద్ధి కోసం కృషిచేసిన తొలితరం ఉద్యమకారిణి చదువులు చెప్పిన తల్లి సావిత్రి పూలే అని వారు కొనియాడారు సమాజంలో బ్రాహ్మణ అవమానాలు చేసిన ఎన్ని అవమానులు ఎదుర్కొన్న మడమ తిప్పని వీర వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు సమాన హక్కుల కోసం సత్యశోధన అనే సంస్థను స్థాపించి బాల్య వివాహాలు నిర్మూలన కోసం స్త్రీల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా పూలే దంపతులు విశ్వసించారని వారన్నారు అంటరానితనం నిర్మూలన కోసం ప్రజలను చైతన్యం చేసిన మహనీయురాలని వారు అన్నారు కుల మతాలకు అతీతంగా సమాజం ని ప్రేమించిన ప్రేమ స్వరూపుని అని కొనియాడారు ఆధునిక విద్య ద్వారానే మహిళలు విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన మనిషిఅని, మహిళల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన సావిత్రి బాయి పూలే అని అన్నారు.

## బీజేపీ మహిళ మోర్చా నాయకురాలి నీ పరామర్శించిన కొండ లక్ష్మణ్



**జగిత్యాల మీడియా టుడే - మార్చ్ 10**
ఇటీవల బైక్ యాక్సిడెంట్ కు గురైన జగిత్యాల బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు దురిశెట్టి మమత ను పరామర్శించిన కె ఎల్ గ్రూప్ అధినేత కొండ లక్ష్మణ్ గారు వారితోపాటు పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్ సిరికొండ రాజన్న రమణ లింగారెడ్డి సుంచు సురేష్ పాల్గొన్నారు

## ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో విజయవంతమైన శస్త్రచికిత్స

**4.5 కిలోల అండాశయ గడ్డ (కణితి )ను విజయవంతంగా తొలగించిన వైద్యులు**

**అత్యాధునిక చికిత్సతో రోగిని కాపాడిన ఆద్య హాస్పిటల్ వైద్యులు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
నగరంలోని ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ సతీష్ కుమార్ లాప్రోస్కోపిక్ సర్జన్ ఆధ్వర్యంలో కడుపులోని అండాశయంలో ఏర్పడిన భారీ గడ్డ (కణితి )ను ఆపరేషన్ ద్వారా విజయవంతంగా తొలగించార ు.బాధితురాలు తీవ్రమైన కడుపునొప్పి తో ఆసుపత్రికి రావడంతో వైద్యులు తక్షణమే పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో అండాశయంలో సుమారు 4 కిలోల 500 గ్రాముల బరువున్న భారీ గడ్డ (కణితి )ఉన్నట్లు గుర్తించారు. అనంతరం వెంటనే శస్త్రచికిత్స చేసి ఆ కణితి తొలగించారు.శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తవడంతో బాధితురాలు ప్రస్తుతం కోలుకుంటోంది. తక్షణమే చికిత్స అందించి తమకు ఉపశమనం కలిగించిన డాక్టర్ సతీష్ కుమార్ అలాగే డాక్టర్ నారగాని రాంప్రసాద్ (జనరల్ మెడిసిన్) కు బాధితురాలు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 14న బండి సంజయ్ ఆధ్వర్యంలో అంజన్న ఆశీర్వాద యాత్ర

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 10 :**




స్థానిక సంస్థల్లో బిజెపి విజయం సాధించినందుకు మరియు కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కైవసం చేసుకున్నందుకు కృతజ్ఞ తగా కొండగట్టు అంజన్న ఆశీర్వాదయాత్ర చేపట్ట నున్నారు . ఈనెల 14న శనివారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ఉదయం 6 గంటలకు అంజన్న ఆశీర్వాద యాత్ర మహాశక్తి ఆలయం నుండి ప్రారంభమై , 40 కిలోమీటర్ల మేర సాగే పాదయాత్ర సాయంత్రానికి కొండగట్టుకు చేరుకుంటుంది. ఈ పాదయాత్రకు నూతన ప్రజాప్రతినిధుల తో పాటు దాదాపు పదివేల మంది బిజెపి కార్యకర్తలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కొండగట్టు అంజన్న మొక్కులు తీర్చుకొనున్నారు.

## వెలుగుమట్ల బాధితులకు ఇండ్ల స్థలాల పట్టాలు



**త్వరలో అధికారక ప్రకటన**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం: వెలుగుమట్ల కూల్చివేత బాధితుల్లో అర్హులైనవారికి బుధవారం పంపిణి చేసే ఇంటి స్థలం పట్టాలకు సంబంధించిన భూమి ఏ ప్రాంతంలో ఉంది? ప్రభుత్వం ఏ స్థలాన్ని లబ్ధిదారులకు ఇవ్వాలని నిర్ణయించింది. ఇదీ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న చర్చ.వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గత నెల 24వ తేదీన ఇండ్లు కూల్చేసిన అంశంలో ప్రభుత్వం భారీ స్థాయిలో ఆరోపణలను, విమర్శలను మూటగట్టుకుందనే అంశం నిర్వివాదం. రాజకీయంగా పూడ్చుకోలేని స్థాయిలో నష్టం అప్రతిష్టను మూటగట్టుకున్న ఈ ఘటనలో ప్రస్తుతం నష్ట నివారణ చర్యలు చేపట్టినట్లు స్పష్టంగానే కనిపిస్తోంది. ఈమేరకు బుధవారం దాదాపు 350 మందికి ఇంటి స్థలాల పట్టాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పంపిణీ చేస్తారని అధికారిక షెడ్యూల్ కూడా విడుదలైంది. అయితే వెలుగుమట్ల బాధితులకు ఇండ్ల స్థలాలు ఎక్కడ కేటాయిస్తున్నారనేదే అసలు చర్చగా మారింది. సేకరించిన విశ్వసనీయ సమాచారం ప్రకారం... ఎక్కడైతే ఇండ్లను కూల్చారలరో.. అదే ప్రదేశంలోనే అర్హులైన పేదలకు ఇంటి స్థలం పట్టాలను అందించనున్నారు. మొత్తం 9.00 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 350 మందికి వెలుగుమట్ల భూదాన్ భూముల్లోనే ఇంటి స్థలం పట్టా కాగితాలను ప్రదానం చేయనున్నారు. ప్రతి లబ్ధిదారునికి 75 చదరపు గజాల విస్తీర్ణపు స్థలాన్ని కేటాయిస్తూ పట్టా కాగితాలు తయారైనట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ విషయం అధికారికగా ధ్రువపడాల్సి ఉంది.

# 1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు

**ఫ్లాట్ ఫర్ సేల్' బోర్డులతో మోసం - చుంచుపల్లి తండాలో రియల్ ఎస్టేట్ దందా**

**అధికారుల తీరుపై విమర్శలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మార్చి10 (మీడియా టుడే)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు ఉన్నాయ్ అంటూ అమాయక ప్రజలకు అంటగడుతున్న ప్లాట్లు. పైసా పైసా కూడా పెట్టుకుని పొంతంటే కల నెరవేర్చుకుందాం అనుకునే తరుణంలో రియల్ ఎస్టేట్ ముసుగులో అన్ని అనుమతులు ఉన్నాయ్ అంటూ నమ్మబలుకుతూ ఫ్లాట్లని అమ్మేస్తారు. ఇక అప్పటినుండి మొదలవుతాయి ప్లాట్ కొనుక్కున్న వారికి కష్టాలు. ఇల్లు కట్టుకుందామంటే అనుమతులు ఉండవు ఇంటి నెంబర్లు రావు. ఇదేంటని ప్రశ్నిస్తే తిరగబడతారు. 1/70 యాక్ట్ లో వెంచర్లు ఎవరు కొనుగోలు చేసిన నష్టపోతారని చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ సెక్రటరీ తెలియజేస్తున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ కనీస అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, కనీస అనుమతులు లేకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్లను ఏర్పాటు చేస్తున్నారు అధికారుల కళ్ల ముందే జరుగుతున్నా, వారు కనీసం స్పందించకపోవడం వెనుక భారీ స్థాయిలో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.చుంచుపల్లి తండా పరిసరాల్లో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ వెలుస్తున్న పలు వెంచర్లకు కనీస అనుమతులు లేవనేది బహిరంగ రహస్యం. పంచాయతీ సెక్రటరీ సైతం ఇదే చెప్తున్నారు కానీ ఫ్లాట్లు కొన్న అమాయకులు తర్వాత తెలుసుకుంటున్నారు. ఆకులు కాలాక చేతులు పట్టుకుంటే ఏం లాభం అన్నట్టు ముందు ఎవరు చెప్పినా వినకుండా ప్లాట్లు కొనుగోలు చేస్తారు తర్వాత తలలు పట్టుకుంటారు అధికారుల చుట్టూ తిరుగుతారు కానీ ఎటువంటి ప్రయోజనం ఉండదు. మాయమాటలతో సామాన్యులకు ముప్పు ఏర్పడుతుంది ఇక్కడ ప్లాట్లు కొంటే భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు కాక, సామాన్యులు అప్పుల పాలయ్యే ప్రమాదం ఉంది. మౌలిక వసతులు కల్పిస్తామని నమ్మించి ప్లాట్లు అంటగడుతున్న వ్యాపారులు, తీరా అమ్మేశాక కనుమరుగవుతున్నారు.క్షేత్రస్థాయిలో అక్రమ వెంచర్లు వెలుస్తున్నా, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారుల మౌనం రియల్ మాఫియాకు వరంగా మారింది.చుంచుపల్లి తండా పంచాయతీలో జరుగుతున్న ఈ అక్రమ భూ బాగోతంపై జిల్లా అధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అక్రమ వెంచర్లను గుర్తించి, వాటి ముందు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలి

**-తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం. రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి**

**సిఎండి కి వినతి పత్రం - ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి**

**కార్పొరేట్ మెడికల్ బోర్డ్ నిర్వహణ ఇతర సమస్యలపై వినతి**



**కొత్తగూడెం, మార్చ్ 10 (మీడియా టుడే ):**
ఉద్యోగుల ఆరోగ్య సామర్థ్యాన్ని ఫిట్నెస్ అంచనా వేయడానికి నిర్వహించే కార్పొరేట్ మెడికల్ బోర్డ్ సీఎంబి సమావేశాలు మార్చి 2025 వరకు క్రమం తప్పకుండా జరిగాయి. ఆ తర్వాత, గత బోర్డుల ద్వారా హయ్యర్ సెంటర్లకు రిఫర్ చేయబడిన ఉద్యోగుల కోసం మాత్రమే జూలై 2025లో ఒక ప్రత్యేక బోర్డు నిర్వహించబడింది.అనంతరం, సిక్ రోల్స్‌లో (సిక్ రోల్స్) ఉన్న ఉద్యోగుల కోసం నవంబర్ 2025లో మరొక మెడికల్ బోర్డును నిర్వహించారు. అయితే, అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి మెడికల్ బోర్డు నిర్వహించబడలేదు. ఈ నేపథ్యంలో, ఈ క్రింది అంశాలను మీ పరిశీలన కోసం సమర్పిస్తున్నాము:సి ఎం బి నిర్ణయాల సమీక్ష: కార్పొరేట్ మెడికల్ బోర్డు మూల్యాంకన ప్రక్రియను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది. తీవ్రమైన గుండె జబ్బులు, నరాల వ్యాధులు, కిడ్నీ సమస్యలు శారీరక వైకల్యంతో బాధపడుతున్న ఉద్యోగులను కూడా పలు సందర్భాల్లో విధులకు అర్హులుగా (ఫిట్) ప్రకటించడం గమనించబడింది. ఇటువంటి ఉద్యోగులను విధుల్లో చేర్చుకోవడం వారి భద్రతకే కాకుండా ఇతరుల భద్రతకు కూడా ముప్పు కలిగించవచ్చు. కావున, జూలై నవంబర్ 2025 బోర్డులలో 'ఫిట్' అని ప్రకటించబడిన వారికి పునఃవైద్య పరీక్షలు రీ- మెడికల్ ఎడమినేషన్) నిర్వహించాలి. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి పురోగతి లేదు. సీఎం బి నిర్వహణ కాలపరిమితి: గతంలో ఉన్న పద్ధతి ప్రకారం, కార్పొరేట్ మెడికల్ బోర్డును ప్రతి నెలా (మంత్లీ బసిస్) నిర్వహించాలి.కారుణ్య నియామకాలు: మరణించిన లేదా వైద్యపరంగా అనర్హత పొందిన (మేదికల్లీ ఇన్వలిడటెడ్) ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల ప్రక్రియ అక్టోబర్ 2025 నుండి నిలిచిపోయింది. కంపెనీ నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను తక్షణమే పునఃప్రారంభించాలి.కావున, పైన పేర్కొన్న సమస్యలను పరిశీలించి, వాటిని త్వరగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు.

# పెంచినగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**మహిళాసమైక్యనాయకురాలుమారిశెట్టి విజయదుర్గ డిమాండ్**



**నేలకొండపల్లి మార్చ్ 10 వీడియో టుడే**
కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూనేలకొండపల్లి లోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో మంగళవారం మహిళా సమాఖ్య నాయకులు మారిశెట్టి విజయదుర్గ ఆధ్వర్యంలో మహిళలు రోడ్డు పై కట్టెల పోయి పై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మహిళలుమోడీ డౌన్ డౌన్, కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నసించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మారిశెట్టి విజయదుర్గ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ బండ పై ఐదువందలు రూపాయలు సబ్సిడీ ఇస్తామని మొండి చేయి చూపిందని ఆమె తీవ్రంగా ఆరోగ్యంగా. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు బదుగు మాధవరావు,గుడిమెట్ల శ్రీనివాసరావు, ఎచ్చెర్ల గౌరి శంకర్,మహిళా నాయకులు బదుగు రాజేశ్వరి,ఈడేబోయిన వెంకటరమణ, ఊటుకూరి విజయ, కట్టేకోల ఉషా, మందాటి సిందు, భూక్యా భారతి, ఎచ్చెర్ల శారధ, దొడ్డా వెంకన్న, అంబటి సుప్రియ, గుగులోతు రోజా, ముత్తవరపు రమాదేవి తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్

**ఎస్ఐ రమాకాంత్**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 10:**
బోయిన్ పల్లి, మండలం స్తంభంపల్లి గ్రామ శివారులో గల గంజి వాగు నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకొని . ఈ ఘటనకు సంబంధించిన వివరాలను బోయినపల్లి ఎస్ఐ . రమాకాంత్ వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. స్తంభంపల్లి గ్రామానికి చెందిన చంద్రగిరి భరత్ అనే వ్యక్తి తన స్వరాజ్ ట్రాక్టర్ నెం: టీజీ 23 టీ 1162/ 1163 (ం+23ు1162/1163) ద్వారా గంజి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు తనిఖీలు చేపట్టగా పట్టుకున్నారు.ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్నందుకు గాను సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.నిందితుడిని అదుపులోకి తీసుకొని , ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ కు తరలించి స్వాధీనం చేసుకొని వ్యక్తిని రిమాండ్‌కు తరలించారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ హెచ్చరించారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**



**మీడియా టుడే జగిత్యాల జిల్లా**

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం గొల్ల పల్లి మండలం లొత్తునూరు గ్రామంలో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో కార్యక్రమానికి మాజీ మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా అందత్వ నివారణే లక్షంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. క్లబ్ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాజరై తాటిపాముల వినోద్ కుమార్ ఐజ వీజ లయన్స్ క్లబ్ జగిత్యాల్, వడ్లగట్ట శంకర అధ్యక్షులు, గుండేటి గంగాధర్ ప్రధాన కార్యదర్శి, సామల శ్రీహరి కోశాధికారి మరియు లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ గా డాక్టర్ కవ్వంపల్లిసత్యనారాయణ పదవీ స్వీకారనికి మహోత్సవానికి అహ్వనం

**మానకొండూర్ మీడియా టుడే మార్చి 10:**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగం చైర్మన్ గా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం పదవీ స్వీకారం చేయనున్నారు. గాంధీభవన్ లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుబొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నారు.డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మధ్యాహ్నం 12 గంటలకు గన్ పార్క్ నుంచి గాంధీ భవన్ వరకు ర్యాలీ సాగుతుందని .అనంతరం టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ గా పదవీ స్వీకారం చేస్తారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని, అలాగే మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుంచి పార్టీ ఎస్సీ సెల్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు .

## టీఎన్ జి ఓ డైరీ డిస్ట్రిబ్యూషన్

**మానకొండూర్ మీడియా టుడే న్యూస్ మార్చి 10:**




మానకొండూరు మండలంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానకొండూర్ సి ఐ శ్రీలత మరియు ఎంపీడీవో వరలక్ష్మి లకు డాక్టర్ సల్మాన్ ఎంపీ ఓ సతీష్ రావు వీరందరికీ టీజీవో జిల్లా సెక్రెటరీ డాక్టర్ అరవింద్ మరియు డిస్టిక్ కల్చరల్ సెక్రెటరీ బాదావత్ రాజు నాయక్ డైరీ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అందరూ ఏకతాటిపై ఉండి ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ఉండాలని ఉద్యోగుల సమస్యల పట్ల ఎన్ జి ఓ అసోసియేషన్ ముందు వరుసలో ఉండాలని కోరారు

## పశువులకి గాలికుంటు నివారణ టీకాలు



**మానకొండూర్ మీడియా టుడే న్యూస్ మార్చి 10**

:మానకొండూర్ మండలంలోని లలితాపూర్ మరియు శంషాబాద్ గ్రామాలలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంని మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మద్రి ఓదేలు యాదవ్,సర్పంచ్ పుల్లూరు శారద , ఉపసర్పంచ్ మద్రి కుమార స్వామి గార్లు ప్రారంభించడం జరిగింది.శంషాబాద్ లో సర్పంచ్ మెరుగు కళావతి, ఉప సర్పంచ్ డోల్ల సతీష్ గార్లు ప్రారంభించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువులకు ప్రాణాంతక వ్యాధి అని,పశువులకు జ్వరం రావడం,పాల దిగుబడి తగ్గడం, చివరికి మరణించడం జరుగుతుందని కావున రైతులందరూ తమ పశువులకి గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించడం జరిగింది. మొత్తం 316 పశువులకి గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంని మండల పశువైద్యాధికారులు శ్రీ డాక్టర్ అరవింద్ రెడ్డి,డాక్టర్ సుస్మిత గార్లు నిర్వహించారు మరియు సిబ్బంది రఫుల్ల,విజయలక్ష్మి,మమత, సంధ్య రాణి, పోచయ్య, కనకయ్య,కిరణ్,అనిత వెంకటయ్య,మల్లయ్య, కొమురమ్మ, మరియ, కుమార్, అరున్ సాగర్, రైతులు పాల్గొన్నారు.

# కంది కట్కూర్ లో ఇసుక ట్రాక్టర్ బోల్తా

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్.మీడియా టుడే: మార్చి 10**

ఇల్లంతకుంట మండలంలో మంగళవారం ఒక భారీ ప్రమాదం తృటిలో తప్పింది. కంది కట్కూర్ గ్రామ శివారులో ఇసుకతో వెళ్తున్న ఒక ట్రాక్టర్ అతివేగం కారణంగా అదుపు తప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్‌లో ఉన్న పలువురికి గాయాలైనట్లు సమాచారం ప్రమాదాన్ని గమనించి వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకోని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. నివాస ప్రాంతాలు, మలుపుల వద్ద కూడా ఇసుక ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో వెళ్తున్నాయని, దీనివల్ల సాధారణ పాదచారులు, ఇతర వాహనదారులు ప్రాణం గుప్పిట్లో పెట్టుకొని వణికిపోతున్నారని వాహన




దారులు,పాదచారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తూ అతివేగంతో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు

# భూదాన్ భూముల్లో శిథిలాల తొలగుంపు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : అక్రమ కూల్చివేతలు వ్యతిరేకంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివిధ పార్టీలు,సంఘాలు బాధితులకు అండగా అనేక ధర్నాలు నిర్వహించారు. కూల్చివేతల అంశం ఇటు మెయిన్ స్ట్రీమ్ మీడియాలో,అటు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ అవడం, ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులపై ఆరోపణలు రావడంతో ప్రభుత్వం ఇరుకున పడింది. డ్యామేజ్ కంట్రోల్ కోసం రంగంలోకి దిగిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంపెట్టీ గుడిసెలు కోల్పోయిన వారిలో అర్హులైన వారందరికీ ప్లాట్లు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తాజాగా కూల్చివేతలు జరిగిన ప్రాంతంలో మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పోలీసుల పహరా మధ్య శిధిలాలను తొలగిస్తున్నారు,పదుల సంఖ్యలో ప్రోక్లైనర్లు,వందలాది ట్రాక్టర్లు, టిప్పర్ల సహాయంతో యుద్ధ ప్రాతిపదికన శిధిలాలను తొలగిస్తున్నారు,ఇంత పెద్ద ఎత్తున టిప్పర్లు,ట్రాక్టర్లు పెట్టీ శిధిలాలను తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందని అక్కడి అధికారులను ప్రశ్నించగా పైఅధికారుల ఆదేశాల మేరకు శిధిలాలు తొలగిస్తున్నామని,అంతకు మించి మాకేమి తెలియదని తెలిపారు.కాగా బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో భూదాన్ భూముల్లో ఇళ్ళు కోల్పోయిన అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

**బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**నెలకొండపల్లి మార్చ్ 10 మీడియా టుడే**

భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు కొండా హర్ష వర్ధన్ ఆధ్వర్యంలోమంగళవారం చెరువు మాదారం గ్రామంలో సావిత్రిబాయి పూలే వర్ధంతినీ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికీ బిజెపి మండల అద్యక్షులు పాగర్తి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ. భారత దేశం లోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ,గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఆయన కొనియాడారు,బాలికల విద్య, మహిళా సాధికారత కోసం కృషి చేశారని, ప్లేగు వ్యాధి సోకిన రోగులకు సేవ చేశారనీ. ఆమె త్యాగాన్ని స్మరిస్తూ దేశవ్యాప్తంగా నివాళులర్పిస్తారనీ, వ్యాధి సోకిన చిన్నారిని ఆసుపత్రికి తీసుకువెళుతూ ఆమెకు కూడా ప్లేగు వ్యాధి సోకి 10 మార్చి 1897న మరణించారనీ సుధాకర్ గుర్తు చేశారు.తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో పూణేలోని భిడేవాడాలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారనీ.ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారని. ఆమె మహిళలకు పాఠాలు చెప్తుంటే ఎంతో మంది ఆమెను అవమానపరిచారని అయినా ఆమె



పట్టు వదలని విక్రమార్కుడిలా మహిళలకు విద్యాబుద్ధులు నేర్పారనిసుధాకర్. చెప్పారు .అంటరానితనం ,బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారనీ ,వితంతు పునర్వివాహాలనుప్రోత్సహించారనీ,బాల హత్య నిరోధక గృహాన్ని స్థాపించారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవింద రావు. మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా నాగసాయి,కొదమగుండ్ల స్వామీదాస్,గెల్లా గిరి,గెల్లా రామకృష్ణ, గ్రామ స్థానికులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ కు వినతిపత్రం ఇచ్చిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు



**మందమర్రి మీడియా టుడే మార్చి 10 2026:**

సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను వెంటనే విధులకు తీసుకోవాలని ఉద్యోగ భద్రతను కల్పించాలని మంగళవారం గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో గత 12 సంవత్సరాలుగా 213 మంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమరి ఏరియా డివిజన్లో ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ సెక్యూరిటీ విభాగంలో 213 మంది గత పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామనరు. గత కాంట్రాక్ట్ అయినటువంటి విపి వర్గీస్ సెక్యూరిటీ టెండర్ ముగిసిందని అన్నారు.దీనితో ప్రవేట్ సెక్యూరిటీ డ్యూటీలను నిలుపుదల చేశారని తెలిపారు. కొత్త టెండర్ రావడం జరిగింది కానీ ఇంకా అమలు చేయకపోవడంతో 213 మంది గాడ్స్ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతు కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రివర్యులు చొరవ తీసుకొని కొత్తగా వచ్చిన టెండర్లు వెంటనే అమలు చేసి సెక్యూరిటీ గార్డుల విధులను త్వరగా ప్రారంభించి విధుల్లోకి తీసుకునే విధంగా చూడాలని కోరారు.పాత టెండర్ ఉన్న విధంగానే 126 పోస్టులను కొనసాగించే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. పోస్టులు తగ్గించిన ఎడల 213 మందికి డ్యూటీలు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి,బెల్లంపల్లి, ఆర్కేపి ప్రవేట్బిసెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ సత్యప్రసాద్**


**రాయికల్-మీడియా టుడే-మార్చి 10:**

పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు.రాయికల్ పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను, మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు, ప్రజా ప్రదేశాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. మాదిగకుంటను సందర్శించి కుంట సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని ఇటిక్యాల గ్రామాన్ని సందర్శించి నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి కేంద్రం, జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల భవనాల పనులను పరిశీలించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన ఆరోగ్య, విద్యా సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజు,



తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీఓ చిరంజీవి, కౌన్సిలర్లు భుక్యా రాకేష్, పుర్రె శ్రీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్ 10:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్ర మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తనయుడు రాష్ట్ర అనిరుధ్ యాదవ్ జన్మదిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ విల్లాస్ నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన జన్మదిన వేడుకలలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సభ్యులు, అభిమానులు. ప్రతిఒక్కరూ విచ్చేసి యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ గారిని గజమాలలతో, శాలువాలతో సత్కరస్తూ ,పూలబొకేలను బహుకరిస్తూ,ఆత్మీయతతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదిస్తూ.. హృదయపూర్వకంగా నిండుమనస్సుతో రాగం అనిరుధ్ యాదవ్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాగం అనిరుధ్ యాదవ్ ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం స్వీకరించి జన్మదిన వేడుకలను జయప్రదం చేశారు.

## కవిత అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

**వెలుగుమట్ల భూ నిర్వాసితులకు మద్దతుగా జాగృతి అధ్యక్షురాలు కవిత చేసే దీక్ష కు సంపూర్ణ మద్దతు - గుంజపడుగు హరిప్రసాద్**

**తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు**



**కరీంనగర్ మీడియా టుడే మార్చి 10**
:ఖమ్మం జిల్లాలో వెలుగుమట్ల బాధితుల పక్షాన అంబేద్కర్ భవన్‌లో నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్క అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి జరిగిన పెద్ద అవమానకరం. అదికూడ మహిళ పోలిసులు లేకుండా ఒక మహిళ నాయకురాలును ఖమ్మంలో అరెస్ట్ చేసి హైదరాబాద్ వరకు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో ఎవ్వరికి వారు అందిన కాడికి దోసుకోవాలి దాచుకోవాలి అనే పద్దతిలో ఖమ్మం మంత్రులు పనిచేస్తున్నారు. నిర్వాసితులకు మద్దతుగా దీక్ష చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితక్క అడ్డుకోవడం అంటే ప్రజల గొంతును అణచివేయడమే. కానీ ఇలాంటి అరెస్ట్ లకు, పోలిసులు ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు కవిత కానీ తెలంగాణ జాగృతి నాయకులు కానీ బెదిరిపోరు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏ విధంగా పాలన చేసారో ప్రజలను ఏ విధంగా అణచివేలకు పాల్పడ్డారో ఇప్పుడు అదేవిధంగా ప్రజా పాలన అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడ బుల్డోజర్స్ నమ్ముకుని పరిపాలన చేస్తుంది. పేదల భూములు లాక్కుని ప్రభుత్వ పెద్దలే తమ బినామీల పేరుతో కబ్జాలు చేస్తున్నారు. బాధితుల పక్షాన కవితక్క దీక్ష కు ఖమ్మంలో అరెస్ట్ చేసి హైదరాబాద్ తీసుకు వచ్చిన కవితక్క తమ దీక్షను కొనసాగిస్తూనే ఉంది యావత్ తెలంగాణ ప్రజలు ఈరోజు కవితక్క దీక్ష మద్దతుగా వస్తున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా వెలుగుమట్లలో కుల్చిన స్థలంలో బాధితులకు స్వంత పక్క ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలి లేకపోతే ఈ ప్రభుత్వం మీద ప్రజలే తిరుగుబాటు చేసే రోజులు వస్తాయని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు

## గౌడ కులస్థులు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సన్మానం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 10 :**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీమాతా అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్, కొయ్యడ రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకూరి గోవర్ధన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ, సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల విజయ్, ఓల్లాల రజిత, వెంకటేష్, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, ఉప సర్పంచ, గడ్డమీది పరుశురాం, అనగోని అభిలాష్ గౌడ్, ముత్యం బాల గౌడ్, బండారి నరేష్, నాయకులు ముత్యం అమర్, గౌడ్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, కొయ్యడ భాస్కర్ రిపోర్టర్ దేవేందర్ ,గౌడ్, బండారి శ్రీనివాస్ గౌడ్ , నాయిని తిరుపతి గౌడ్ , గుండా రవి , కొమిరె లక్ష్మణ్ గౌడ్, వివిధ గ్రామాల వార్డ్ సభ్యులు, మండల గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**



**మానకొండూర్ మీడియా టుడే మర్చి 10**
మానకొండూరు మండల కేంద్రంలోని ఉపాధి కూలీల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పొట్టగొట్టే వి బి జి రామ్ జి చట్టాన్నిరద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి చేశారు. మంగళవారం రోజున మానకొండూరు మండలంలోని శ్రీనివాసనగర్లో ఉపాధి హామీ కూలీల పని ప్రాంతాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ యూపీఏ వన్ హాయంలో సామాజిక భద్రత, వలసల నివారణలో భాగంగా, కమ్యూనిస్టు పార్టీలు పోరాడి సాధించిన జాతీయ ఉపాధి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పథకం పేరుతో ఉపాధి కూలీల పొట్టగొట్టే చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ చట్టానికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉపాధి కూలీలకు పని ప్రాంతాల్లో కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు. ప్రథమ చికిత్స కిట్టులు లేకుండా, టెంట్లులేకుండా వ్యవసాయ కూలీలతో పనులు చేయించుకుంటున్నారన్నారు. ఐరిష్ పేరుతో నానా రకాలుగా ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మూడు నాలుగు గంటలు పని చేసిన తర్వాత ఐరిష్ రాకుంటే ఉపాధి కూలీలను ఇంటికి పంపుతున్నారని, ప్రత్యామ్నాయ మార్గాలు లేకుండా పని చేసిన తర్వాత కూడా ఇంటికి పంపడం చాలా దుర్మార్గం అన్నారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు పని చేస్తున్నప్పటికీ కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు వారాలుగా పనిచేసిన డబ్బులు ప్రభుత్వం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. పని మొదలుపెట్టినప్పుడు, ముగిసిన తర్వాత రెండు సార్లు ఫోటోలు తీయడం వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాఫ్ట్వేర్ ప్రాబ్లం తో ఫోటోలు మ్యాచ్ కాకపోవడం వల్ల కార్మికులు పని నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తగా పని కార్డు కోసం అప్లై చేస్తున్న వారికి జాబ్ కార్డు ఇవ్వడం లేదని కేవలం ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ అయిన వారికి మాత్రమే ఇస్తామని సమాధానం చెబుతున్నారని, ఇది కార్మికుల పొట్ట కొట్టడమేనని అన్నారు. గత పది సంవత్సరాలుగా గడ్డపారలు, పారులు, తట్టలు లాంటి పనిముట్లు ఇవ్వడం లేదని వెంటనే వాటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా కూలీలపై కక్షగట్టి ఆ చట్టాన్ని రద్దుచేసి పీబీజీ రాంజీ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. గత చట్టంలో కార్మికులకు ఉన్న సౌకర్యాలను ఈ చట్టంలో రద్దు చేసింది అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇస్తే రాష్ట్రం 10% నిధులు ఇచ్చేది అన్నారు. కొత్త చట్టంలో కేవలం 60 శాతం మాత్రమే కేంద్రం ఇస్తుందని చెప్పడం ఉపాధి కూలీలను నట్టేట ముంచడమేనన్నారు. గత 12 సంవత్సరాలుగా బడ్జెట్లో ఉపాధిహామీ పథకానికి నిధులు కోత పెడుతూ వస్తుందన్నారు. ఈ బడ్జెట్లో ఆరు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపాధి కల్పించే బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుందన్నారు. పేదల పుట్టగొట్టే చట్టాన్ని తీసుకొచ్చిన బిజెపి మంత్రులను ఎంపీలను ఎమ్మెల్యేలను ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలీలందరూ బిజెపి తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసే వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయకంటి శ్రీనివాస్, లతోపాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 10, 2026:**
రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ఆస్రా మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గానికి 750 తోఫా కిట్లు రాగా మందమర్రి మండలానికి 112 కేటాయించడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో మైనారిటీ షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మందమర్రి మున్సిపాలిటీలోని 19 వ వార్డులో గల కబరస్థాన్ కు ప్రహరీగోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిర్మాణానికి గల సమస్యలను త్వరలోనే పరిష్కరించి నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం



జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో ఎ టి సి ఏర్పాటు కొరకు భూమి మంజూరు చేయడం జరిగిందని, త్వరలో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎ టి సి లలో వృత్తి విద్యలో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకలో అగ్ని ప్రమాదం

**- పలువురికి గాయాలు**

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 10,మీడియా టుడే.**
ఖానాపురం మండలం చిలకమ్మనగర్ గ్రామ పరిధిలోని గోవింద్ తండాలో మంగళవారం రాత్రి బోనాల వేడుక సందర్భంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని దుర్గమ్మ గుడి పండుగ నేపథ్యంలో అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో హిజ్రాలు సంప్రదాయ నృత్యాలు చేస్తూ భక్తులను ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో భాగంగా బోనాలను మధ్యలో ఉంచి చుట్టూ గుండం గీసి అందులో పెట్రోల్ పోసి మంటలు వెలిగించి నృత్యాలు చేస్తున్నారు. ఈ సమయంలో మంటలు తగ్గిపోవడంతో మరోసారి పెట్రోల్ పోసే క్రమంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి అక్కడ నృత్యాలను వీక్షిస్తున్న




ప్రజలపై పడడంతో పలువురికి మంటలు అంటుకున్నాయి.ఈ ఘటనలో కొందరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటనతో అక్కడ కొంతసేపు ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని హుటాహుటిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల్లో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.


# బందెల దొడ్డిగా మారిన పాఠశాల ఆవరణం

**దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు - పట్టిపట్టనట్టు వున్న గ్రామ సర్పంచ్**

**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 10 కోదాడ (మోతే)**
సూర్యాపేట జిల్లా మోతె మండలం నాగయ్య గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పాతభవనం ప్రస్తుతం పాడుబడి పశువులదొడ్డిగా మారింది అని స్కూల్ పిల్లలు తల్లిదండ్రులకు తెలియపరచటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల సమీపాన్ని పశువుల దొడ్డిగా మార్చితె బాగోదు దానిని మార్చాలని పశువుల యజమానికి చెప్పిన



ఫలితం లేకపోవటంతొ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలతొ సర్పంచ్ కు తెలియ పర్చినా కానీ పట్టి పట్టనట్టే వున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎలాగైనా ఆ స్కూల్ ఆవరణం నుండి పశువులను మార్చాలని కోరుతున్నారు.




## మాస్ పల్స్ తెలిసింది

అగ్ర హీరోలతో కలసి భారీ చిత్రాల్లో నటిస్తున్నా.. మంగళూరు సోయగం పూజాహెగ్డేకు అదృష్టం కలిసి రావడం లేదు. బాక్సాఫీస్ ఫలితాల పరంగా ఈ భామ కాస్త నిరుత్సాహంగా ఉంది. అయితే అవకాశాలపరంగా ఎలాంటి లోటులేదని, ఈ ఏడాది బ్లాక్‌బస్టర్ హిట్‌తో ముందుకొస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నది. తాజా ఇంటర్వ్యూలో కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుందీ భామ. కెరీర్ ఆరంభం నుంచి కమర్షియల్ సినిమాల్లో నటించడం వల్ల మాస్ పల్స్‌ని బాగా అర్థం చేసుకున్నానని తెలిపింది. గ్లామర్ రోల్స్ కాస్త బోర్? అనిపించినా.. తన స్క్రీన్?ప్రజెన్స్? చూసి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నానని ఈ సొగసరి చెప్పుకొచ్చింది. 'ఇప్పుడు గ్లామర్? రోల్స్?పై ఏమాత్రం మక్కువ లేదు. ప్రభావవంతమైన పాత్రలు చేస్తేనే కెరీర్?లో లాంగ్విటీ ఉంటుందనే విషయం అర్థమైంది. ఇక ఇండస్ట్రీలో పోటీ గురించి నేను అస్సలు ఆలోచించను. ప్రతిభ ఉంది కాబట్టే ఇప్పటికీ భారీ చిత్రాల్లో అవకాశాలొస్తున్నాయి. భవిష్యత్తులో నటిగా సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నా' అని పూజాహెగ్డే పేర్కొన్నది. ఈ భామ దళపతి విజయ్?తో కలిసి నటించిన 'జన నాయగన్?' చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది.

## ఎమోషనల్ లవ్ డ్రామా నిలవే




సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కె.వెన్నంతో కలిసి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'నిలవే'. శ్రేయాసి సేన్ కథానాయిక. రాజ్ అల్లాడ, గిరిధర్‌రావు పోలాడి, సాయి కె.వెన్నం నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్నది. ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 13న సినిమాను విడుదల చేయనున్నట్టు మంగళవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఎమోషన్స్‌తో కూడిన మ్యూజికల్ లవ్ డ్రామా ఇదని, ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా సినిమా రూపొందుతున్నదని మేకర్స్ తెలిపారు. హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, నీవన్ కుమార్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: దిలీప్ కె.కుమార్, సంగీతం: కల్యాణ్ నాయక్, నిర్మాణం: పీవోవీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్.

## అవన్నీ అబద్ధాలే

తాజాగా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకున్నది తెలుగమ్మాయి డింపుల్ హయాతి. త్వరలో మరికొన్ని సినిమాలతో ఈ అందాలభామ సందడి చేయనున్నది. ఇదిలావుంటే.. డింపుల్ హయాతి వివాహిత అని, తన భర్త పేరు డేవిడ్ అని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు డింపుల్ స్పందిస్తూ, తన పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చింది. 'నాకు పెళ్లి అయ్యిందంటూ గతంలో చాలామంది రాశారు. అవన్నీ అబద్ధాలే. నేను అవివాహితను. ఇలాంటి వార్తలు నా కెరీర్‌ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. అందుకే వివరణ ఇస్తున్నా.' అని చెప్పుకొచ్చింది డింపుల్ హయాతి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ సమాధానం వైరల్ అవుతున్నది.



## స్లమ్ డాగ్‌లో విభిన్నంగా..



తమిళ అగ్రనటుడు విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న విభిన్న కథాచిత్రం 'స్లమ్ డాగ్'. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. పూరి కనెక్ట్స్, జెబి మోహన్? పిక్చర్స్ పతాకాలపై పూరీ జగన్నాథ్, చార్మీ కౌర్?, జెబి నారాయణరావు కొండ్రోల్లా నిర్మిస్తున్న ఈ పానిండియా చిత్రం షూటింగ్? పూర్తి చేసుకొని పోస్ట్? ప్రొడక్షన్ దశలో ఉన్నది. కన్నడ అగ్రనటుడు దునియా విజయ్? ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాకు చెందిన ఆయన ఫస్ట్?లుక్? పోస్టర్?ని మేకర్స్? విడుదల చేశారు. విభిన్నమైన గెటప్?లో కనిపిస్తున్న దునియా విజయ్?ని ఈ పోస్టర్?లో చూడొచ్చు. ఆయన ఎనర్జిటిక్? ఎక్స్?ప్రెషన్? ఆ పాత్రలోని ఇన్?టెన్సన్ని తెలియజేస్తున్నది.

ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను ఇందులో దునియా విజయ్? చేస్తున్నారని మేకర్స్? తెలిపారు. సంయుక్త మీనన్? కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో టబు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్?, విజయ్?కుమార్? ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, సమర్పణ: ఛార్మీ కౌర్, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103